## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَرَحْمَتِيْ وَسِعَتْ كُلَّ شَيْءٍ ۭ فَسَاَكْتُبُهَا لِلَّذِيْنَ يَتَّقُوْنَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَالَّذِيْنَ هُمْ بِاٰيٰتِنَا يُؤْمِنُوْنَ (اعراف:157)

**అనువాదం:** నా అనుగ్రహము ప్రతి దానిని ఆవరించియున్నది. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు , దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్య మొనరింతును.

**(ఆరాఫ్: 172).**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)


**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: 7

సంచిక : 42

వార్షిక చందా 600/-రూ॥

**20 అక్టోబర్ 2022 క్రీ, శ. 23 రబీఉల్ అవ్వల్ 1444 హి,ఖ. 20 ఇఖా 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

ఒకవేళ కేవలం దేవుడు ఒక్కడే అని, అతనికి సాటి మరెవ్వరు లేరని విశ్వసించడమే చాలినచో ఇది కూడ ఒక విధమైన అన్యారాధనయే అగును. ఎందుకనగా " లా ఇలాహా ఇల్లల్లాహు తోపాటు ముహమ్మదుర్రసూ లుల్లాహ్" ను మమేకం చేయడమైనది.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కలియుగంను గూర్చి ఈ విధమైన సంకేతాలను తెల్పినారు: ఆ కాలంలో రెండు రకాల విపత్తులు బహిర్గతమగును. ఒకటి అంతర్గతమైనది, రెండవది బహిర్గతమైనది. అంతర్గత విపత్తు అనగా ముసల్మానులు నిజమైన మార్గదర్శకమును ఆచరించకపోవడం. దుష్టత్వములకు అలవాటు పడిపోవడం. మధ్యం, వ్యభిచారం, జూదం వంటి చెడులకు బానిసలుగా మారి దేవుడు నిర్దేశించిన హద్దులను మీరిపోవుదురు. దేవుని నిషేదాజ్ఞలను ఏమాత్రం పట్టించుకోరు. నమాజ్‌లను, ఉపవాసాలను వదిలి వేయుదురు. దేవుని ఆదేశాలను అపహాస్యం చేయుదురు. ఖుర్ఆన్ బోధనలను హేళన చేయుదురు, పరిహాసించెదరు. బహిర్గత విపత్తు అనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్రమైన జీవితంపై నిందలు వేయుదురు. మనస్సును బాధించు మార్గాల ద్వారా ఇస్లాంను అవమానపర్చెదరు. చెడుగొట్టుటకు ప్రయత్నించెదరు. మసీహ్ దైవత్వంను స్వీకరింపజేయుటకు అతని శాపగ్రస్త సిలువను విశ్వసింప జేయుటకు అన్ని రకాల ఎత్తులు, వ్యూహాలను రచించెదరు. మొత్తానికి ఆ కాలానికి చెందిన అంతర్గత, బహిర్గతల ఒక గొప్ప విపత్తును గూర్చిన హెచ్చరికలతో పాటు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ శుభవార్త కూడ అందినది. అనగా ఒక వ్యక్తి ఈ సమాజంలోనే అవతరించబడును. బహిర్గత విపత్తును మరియు క్రైస్తవ ధర్మ వాస్తవాలను స్పష్టముగా తెలియజేస్తూ క్రైస్తవ ధర్మ పునాదులను కదలించును. ఈ కారణం చేతనే అతడు మసీహ్ ఇబ్నే మరియం అనబడును. ఆపై అంతర్గత కలహాలను, అధర్మ మార్గాలను దూరం చేసి మార్గదర్శకాలను మరియు స్వచ్ఛమైన నడవడికను సుస్థిరపర్చును. ఈ కారణం చేతనే అతడు మహ్ది అనబడును. ఈ శుభవార్తను గూర్చియే వ ఆఖరీన మిన్‌హుంలో తెల్పబడింది. మొత్తానికి ఈ రెండు రకాల విపత్తులు ఉద్భవించును. ఈ రెండు విపత్తులకు రెండు నీచములు పునాదులుగా నిలుచును. ఒకటి దజ్జాల్‌గా పిలువబడును. రెండవది యాజూజ్. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 401, ప్రచురణ ఖాదియాన్ 2018).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2151) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినదేమనగా, పాల పొదుగులో పాలను నిల్వచేసుకున్న మేకను ఎవరైన కొనుగోలు చేసినచో ఆ పాలను ముందుగా పితకండి. ఒకవేళ ఆ వ్యక్తి ఆ మేకను ఇష్టపడినచో దానిని అలాగే ఉండనీయండి. ఒకవేళ అతనికి ఇష్టం లేకున్నచో ఆ పాలకు బదులుగా ఒక సాఅ (2.500 కిలోగ్రాముల) ఖర్జూరములను చెల్లించవలసి ఉంటుంది.

(2157) ఇస్మాయీల్ గారు ఖైస్ (బిన్ అబూ హాజిం)ను ఆధారం చేసుకొని ఉల్లేఖించారు. నేను హజ్రత్ జరీర్ రజియల్లాహ్ అన్‌హు తెల్పుచుండగా విన్నాను. వారు ఇలా తెలిపారు: నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యదైవం లేడని, ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క సందేశహరులని, శ్రద్ధతో నమాజ్‌ను సల్పుతానని, జకాత్‌ను చెల్లిస్తానని, (రసూలుల్లాహ్ (స) గారి ప్రతి ఆదేశాన్ని) ఆచరిస్తానని, విధేయుడిగా ఉంటానని, ప్రతి ముసల్మానుడి శ్రేయస్సును కోరుకుంటానని ఒప్పందంపై బైఅత్ చేశాను.

(2216) హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నాము. అంతలోనే ఒక విగ్రహారాధకుడు, చెల్లా చెదురైన తల వెంట్రుకలతో, చాలా పొడుగ్గా ఉండి తన మేకలను కొట్టుకొని వచ్చాడు. అందుకు దైవ ప్రవక్త (స) వీటిని విక్రయిస్తున్నావా? లేదా దానంగా ఇస్తున్నావా? అని అడిగారు. (కథకుడు ఇలా తెలిపాడు. దైవ ప్రవక్త (స) పదం అతియా లేదా హిబా అనే పదాన్ని ఉచ్చరించి ఉండవచ్చును.)అందుకు అతడు లేదు లేదు విక్రయించుటకు వచ్చాను అన్నాడు. అప్పుడు హుజూర్ (స) అతని నుండి ఒక మేకను కొనుగోలు చేశారు.

(బుఖారి కితాబుల్ బుయూఅ సంపుటి4, ప్రచురణ 2008).

**ధర్మబద్ధమైన ప్రతీది పవిత్రమైనది కాదు. పవిత్రమైన వాటిని భుజించడమే ఉత్తమం. మిగిలిన వాటిని భుజించకపోవడమే ధర్మబద్ధం. అలా అని వాటిని నిషేదితములలో చేర్చలేము.**

اِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ وَالدَّمَ وَلَحْمَ الْخِنْزِيْرِ وَمَآ اُهِلَّ لِغَيْرِ اللّٰهِ بِهٖ ۚ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَّلَا عَادٍ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ⁽¹¹⁶⁾

(అనువాదం: అతడు మీకు కేవలం చచ్చినది, రక్తము, పందిమాంసము, అల్లాహ్‌ను గాకుండా మరొకరి పేరుతో బలి ఇచ్చిన వాటిని మాత్రమే నిషేదించెను. వీటిని ఇష్టపడనివాడు, హద్దులు మీరని వాడు ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నప్పుడు (వీటిని తినినచో) నిశ్చయముగా అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమకారుణ్య మూర్తి) అను అన్నహల్ అధ్యాయానికి చెందిన 116వ సూక్తిని విశ్లేషించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా పేర్కొన్నారు:

ఈ సూక్తిని గూర్చి చాలా పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. అదేమనగా, ఇందులో నాలుగింటిని నిషేదించడం జరిగింది. కావున ఈ నాలుగే నిషేదితమా? ఇవి గాకుండా మిగిలినవన్నియు నిషేదితము కావా?. ....

ఇక "ఈ నాలుగే నిషేదించబడ్డాయి, మరేవియును నిషేదించబడలేదు" అని పేర్కొనేవారి విషయానికి వచ్చినచో నాదృష్టిలో కూడ వారి అభిప్రాయం సరైనదనే చెప్పవచ్చును. ఎందుకనగా ఈ సూక్తికి ఈ అర్థం కాకుండా మరే అర్థం కూడ కనిపించడంలేదు. ఈ అభిప్రాయాన్ని వ్యక్తపర్చిన వారిలో ఒకరు ఇబ్నే అబ్బాస్ రజి. వారిని గూర్చి బుఖారిలో జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి గారి ఒక కథనము గలదు. ఆ కథనములో వారు రజి ఈ సూక్తిలో పేర్కొనబడిన నాలుగింటినే నిషేదితముగా భావించేవారని తెల్పడమైనది.(సహీ బుఖారి, సంపుటి 3, రుహుల్ మాని, సంపుటి 8)

అదే విధముగా అబూదావూద్‌కు చెందిన కథనములో కూడ ఇబ్నే ఉమర్ రజి గారి అభిమతం కూడ ఇదేనని పేర్కొనడం జరిగింది. ఆ కథనములో ఈ పదాలు గలవు. అన్నహూ సుహిల అన్ ఉక్‌లిల్ ఖన్‌ఫుజి ఫతలా ఖుల్ ల్లా అజిదు ఫీ మాఅ ఉహియ ఇలయ్యల్ ఆయతి. (సునన్ అబూ దావూద్, భాగం 3, కితాబుల్ అత్‌అమ)

అదే విధముగా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హుమాను ఆధారం చేసుకొని ఇబ్నే అబూ హాతింతోపాటు మరి కొందరు కూడఈ ఉల్లేఖనాన్నే వినిపించారు. అనగా " ఇన్నహా కానత్ ఇజా సుఇలత్ అన్ అక్‌లి కుల్లి జీ నాబిన్ మినస్సిబాఇ వ ముఖ్‌లబిన్ మిన త్తైయిరి ఖాలత్ ఖుల్ ల్లా అజదు ఫీ మా ఊహియ ఇలయ్యల్ అయతి " (రుహుల్ మాని సంపుటి 8)

అదే విధముగా ఇబ్నే అబూ హాతిం రజి ను ఆధారం చేసుకొని ఇబ్నే అబ్బాస్ రజి ఉల్లేఖించారు. అనగా ఖాల లైస మినద్ద వాబ్బి షైఉన్ హరామున్ ఇల్లా మా హర్రమ అల్లాహు తాలా ఫి కితాబిహీ ఖుల్ ల్లా అజిదు. ఇమామం మాలిక్ రజి గారి అభిమతం కూడ ఇదే. (రుహూల్ మఅని, సంపుటి 8, అన్నహల్ అధ్యాయపు సూక్తి)

ఇవి గాకుండా మిగిలినవన్నింటిని తినవచ్చునా? అనే ప్రశ్న ఇక్కడ తలెత్తు తుంది. (పేజి నెం 8లో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో జరిగిన యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. ఈ క్రమంలోనే హిజ్రి 13వ సంవత్సరంలో జరిగిన దిమిష్కస్ విజయంను గూర్చి కొంత మేరకు మీ ముందు ప్రస్తావించుతాను. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో జరిగిన చివరి యుద్ధం ఇది.

హజ్రత్ ఖాలిద్ రజి పూర్తి బలంతో దాడులు చేశారు. రోమన్ సైన్యం నిలబడలేక పోయింది. వారి సైన్యం చెల్లా చెదురైనది. హజ్రత్ రాఫిఅ రజి వీరత్వంను ప్రదర్శించారు. ముసల్మానులు మరొసారి మూకుమ్మడిగా దాడి చేయుటకు సిద్ధపడ్డారు. అనుకోకుండా శత్రువు సైన్యం నుండి కొంత మంది అభయాన్ని కోరుతూ వారి వైపు వచ్చారు. హజ్రత్ ఖాలిద్ రజి వారికి అభయాన్ని ఇవ్వండి, వారిని నా వద్దకు తీసుకరండి అని అన్నారు.

హజ్రత్ అబూబకర్ రజి గారి జీవితానికి చెందిన మిగిలిన అంశాలను గూర్చి తదుపరి జుమా ప్రసంగంలో తెలియజేస్తాను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 02 సెప్టెంబర్ 2022, (02 తబూక్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో జరిగిన యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. ఈ క్రమంలోనే హిజ్రి 13వ సంవత్సరంలో జరిగిన దిమిష్కస్ విజయంను గూర్చి కొంత మేరకు మీ ముందు ప్రస్తావించుతాను. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో జరిగిన చివరి యుద్ధం ఇది. దిమిష్కస్ నగరంను గూర్చిన వివరాలు ఈ విధముగా గలవు. ఈ పురాతన దిమిష్కస్ సిరియా యొక్క రాజధాని. అంతేగాకా విశేష చరిత్ర గల నగరం కూడ. ఆరంభ కాలంలో ఈ నగరం విగ్రహారాధనకు మూల కేంద్రముగా ఉండేది. కాని క్రైస్తవం వచ్చిన తరువాత ఆ విగ్రహాల మంధిరాన్ని చర్చిగా మార్చినారు. పైగా ఇదొక వ్యాపార కేంద్రం. ఈ నగరంలో అరబ్‌లు కూడ నివాసం ఉండేవారు. ముసల్మానుల వ్యాపార బృందాలు కూడ ఇక్కడికి వచ్చేవి. అందువలనే ముసల్మానులకు ఇక్కడి పరిస్థితులన్నింటిని గూర్చి అవగాహన గలదు. దిమిష్కస్ ఒక కోట రూపంలో నిర్మించబడిన సముదాయాలతో మూయబడిన నగరం. రక్షణ పరంగా మరియు కాపాల పరంగా చాలా ప్రత్యేకతమైన స్థానాన్ని కల్గియున్నది. ఈ నగరపు కోట గోడలను పెద్ద పెద్ద రాళ్ళతో నిర్మించారు. ఈ కోట గోడల ఎత్తు 6 మీటర్లు కాగా, వీటిలో చాలా గట్టి ద్వారాలను అమర్చినారు. కోట వెడల్పు 3 మీటర్లు ఉంటుంది ద్వారాలను చాలా పటిష్టముగా మూసివేసేవారు. కోటకు నాలువైపుల చాలా లోతైన గుంతలు తీశారు. ఆ గుంతల వెడల్పు కూడ 3 మీటర్లు. ఆ గుంతను నది నీటితో నింపారు. ఎల్లప్పుడు నిండుగానే ఉంచేవారు. ఈ విధముగా దిమిష్కస్ చాలా పటిష్టమైన, సురక్షితమైన నగరంగా పేరుగాంచింది. ఈ నగరంలోకి ప్రవేశించడం అంత తేలిక కాదు. (సయ్యదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి అలీ ముహమ్మద్ సేలాబి, పుట 725, మక్తబల్ ఫుర్ఖాన్, ముజఫర్ ఘడ్)

హజ్రత్ అబూబకర్ రజి సిరియా వైపు అనేక సైన్యాలను పంపుచున్న క్రమంలో వారు రజి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి కూడ ఒక సైన్యాన్ని ఇచ్చి హిమస్ వైపు పంపించారు. హిమస్ దిమిష్కస్ సమీపంలోని సిరియాకు చెందిన ఒక పురాతన మరియు పెద్ద నగరం. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 333, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2012)(ఫ్రాంగ్ సీరత్ పుట 106, జవార్ అకాడమీ కరాచి)

హజ్రత్ అబూబకర్ రజి ఆదేశానుసారం హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి దమిష్కస్ చేరుకొని మరొక ఇస్లామీయ సైన్యంతో కలిసి నగరాన్ని ముట్టడి చేశారు. దిమిష్కస్ ప్రజలు కోట గోడలపై చేరుకొని ముసల్మానులపై రాళ్ళను, బాణాలను విసరడం ప్రారంభించారు. ముసల్మానులు తోళ్ళతో తయారు చేసిన ఢాలుతో తమను తాము కాపాడుకునేవారు. సమయాన్ని చూసి ముసల్మానులు కూడ వారిపై బాణాలు వేసేవారు. అలా 20 రోజుల సమయం గడిచిపోయింది. కాని ఎలాంటి ఫలితం వెలువడడం లేదు.

దిమిష్కస్ ప్రజలు కోటలో బంధికావడం వలన వారికి చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురు కాసాగాయి. కోటలో అహార పదార్థాలు అయిపోయాయి. అదియే గాకుండా వారి వ్యవసాయ పంటలు అన్నియు కోట బయటనే ఉన్నాయి. కావున వారి వ్యవసాయ పనులకు నష్టం వాటిల్లుచుండెను. కోటలోకి ధాన్యం రాలేదు. నిత్యవసరాలకు కూడ కొరత ఏర్పడింది. ముట్టడి ఎక్కువ కావడం వలన వారు ఇంకా అయోమయస్థితికి చేరుకున్నారు. ఇబ్బందులకు గురైనారు. ఈ క్రమంలోనే దిమిష్కస్‌ను ముట్టడి చేసి 20 రోజుల సమయం గడిచిపోయింది. మరోవైపు హిరఖిల్ చక్రవర్తి అజ్నాదైన్ ప్రాంతంలో చాలా పెద్ద సంఖ్యలో సైన్యాన్ని ఏకం చేస్తున్న సమాచారం ముసల్మానులకు తెలిసింది. ఈ వార్త తెలియదంతో తూర్పు ద్వారం వద్ద ఉన్నటు వంటి హజ్రత్ ఖాలిద్ రజి దక్షణ ద్వారంలో ఉన్నటు వంటి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి వద్దకు చేరుకొని పరిస్థితులను గూర్చి వివరించారు. ఆపై " మనం దిమిష్కస్ ముట్టడిని వదిలి పెట్టి అజ్నాదైన్‌లో ఉన్నటు వంటి రోమన్ సైన్యంతో యుద్ధం చేద్దాం" అని తమ అభిప్రాయాన్ని కూడ తెలియపర్చారు. ఒకవేళ అల్లాహ్ తాలా మనకు విజాయాన్ని ప్రసాదించినచో అప్పుడు దిమిష్కస్‌కు తిరిగి వచ్చి ఇక్కడి సమస్యను పరిష్కరించుదాం అని అన్నారు. అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి నా అభిప్రాయం మాత్రం ఇందుకు భిన్నముగా ఉన్నది. ఎందుకనగా మనం 20 రోజులు కోటను ముట్టడి చేయడం వలన కోటలో ఉన్నవారికి ఇబ్బందులు ఎదురైనాయి. మన భయం వారిలో గుండెలో కల్గింది. ఒకవేళ మనం ఇక్కడి నుండి వెళ్ళిపోయినచో వారికి అవకాశం లభిస్తుంది. వారికి కావల్సిన ఆహార సామాగ్రిని అధికముగా కోటలో దాచుకుంటారు. అజ్నాదైన్ నుండి మనం తిరిగి వచ్చిన తరువాత వీరు మనతో చాలా కాలం వరకు పోరాడేందుకు సిద్ధముగా ఉంటారు.

హజ్రత్ ఖాలిద్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అభిప్రాయాన్ని అంగీకరిస్తూ ముట్టడిని కొనసాగించారు. దిమిష్కస్ కోటకు చెందిన అనేక ద్వారాల వద్ద ఉన్నటు వంటి సేనాధిపతులకు ఇంకా తీవ్రముగా దాడులు చేయమని ఆదేశాలు పంపారు.

హజ్రత్ ఖాలిద్ రజి ఆదేశాన్ని అనుసరిస్తూ నలువైపుల నుండి ఇస్లామీయ సైన్యం తీవ్రమైన దాడి చేసింది. అలా శత్రువు కోటను ముట్టడించి 21 రోజులు గడిచాయి.

హజ్రత్ ఖాలిద్ రజి ముసల్మానులను తీవ్రమైన దాడులు చేయాలని చూసిస్తూ స్వయముగా వారు కూడ తూర్పు దిశలో ఉన్నటువంటి ద్వారంపై తీవ్రమైన దాడి చేశారు. దిమిష్కస్ ప్రజలు ఇప్పుడు చాలా ఆందోళనకు గురి కాసాగారు. పైగా హిరఖిల్ చక్రవర్తి సహాయం కోసం ఎదురుచూడసాగారు. హజ్రత్ ఖాలిద్ రజి పదే పదే దాడులు కొనసాగించారు. వారు అలా యుద్ధ ప్రయత్నంలో ఉండగానే ఒకరోజు రోమన్ ప్రజలు కోట గోడపైకి ఎక్కి చప్పట్లు కొడుతూ, డప్పుదు కొడుతూ నాట్య చేయసాగారు. పైగా సంతోషాన్ని వ్యక్తం చేయసాగారు. ఆ దృష్యాన్ని చూసి ముసల్మానులు ఆశ్చర్యపోయారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఒకవైపు చూడగా అటువైపు నుండి చాలా పెద్దఎత్తున దుమ్ము దూళి గాలిలో ఎగురుతూ రావడం కనిపించింది. దిమిష్కస్ ప్రజలకు సహాయం చేయడం కోసం హిరఖిల్ చక్రవర్తి సైన్యం వస్తుందని వెంటనే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి గుర్తించారు. కొంత సమయం తరువాత గూడాచారులు కూడ ఆ వార్తను బలపరుస్తూ ఇలా అన్నారు. మేము పర్వతాల వెనుక ఒక పెద్ద సైన్యాన్ని చూశాము. అది ఖచ్చితముగా రోమన్‌ల సైన్యం అని అన్నారు. హజ్రత్ ఖాలిద్ రజి వెంటనే వచ్చి హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు పరిస్థితిని గూర్చి వివరించి, మనం సైన్యం మొత్తాన్ని

తీసుకొని హిరఖిల్ పంపిన సైన్యంతో యుద్ధం చేద్దాం ఇందుకు మీరు ఏమంటారు? అని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఇది సరైన విధానం కాదు. ఎందుకనగా ఒకవేళ మనం ఈ ప్రాంతాన్ని వీడినచో దిమిష్కస్ ప్రజలు వెనుక నుండి వచ్చి మనతో యుద్ధం చేస్తారు. ఒకవైపు హిరఖిల్ సైన్యం మరరోవైపు దిమిష్కస్ ప్రజలు. మనం రోమన్‌ల యొక్క రెండు సైన్యాల మధ్యలో ఇరుక్కపోతాము. అని అన్నారు.

అందుకు హజ్రత్ ఖాలిద్ రజి మరి మీ అభిప్రాయం ఏమిటి? అని అడిగారు. అప్పుడు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఇలా అన్నారు. నీవు ఒక ధైర్యవంతుడిని, సహస వంతుడిని ఎంచుకొని, అతనితో పాటు కొంత మందిని సైనికులను పంపి శత్రువులను ఎదురించే పనిని చూడుము అని అన్నారు. కావున హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హజ్రత్ జిరార్ బిన్ అజ్వర్ రజికు 500ల మంది గుర్రపు సైన్యాన్ని అప్పగించి రోమన్ సైన్యాన్ని ఎదురించుటకు పంపించారు. మరొక కథనములో హజ్రత్ జిరార్ రజికు 5వేల సైన్యాన్ని ఇచ్చి పంపినట్లు గలదు. (మర్దానే అరబ్, భాగం 1, అబ్దుల్ సత్తార్ హమ్దాని, పుట 203-204, అక్బర్ బుక్ సేలర్జ్ లాహోర్) (ఫతూహు ష్షామ్, వాఖ్ది సంపుటి 1, పుట 48)

మొత్తానికి హజ్రత్ జిరార్ రజి 500ల మంది సైనికులను తీసుకొని లేదా వారికి కేటాయించిన సైన్యాన్ని తీసుకొని రోమన్ సైన్యంతో యుద్ధం చేయుటకు బయలు దేరినారు. కొంత మంది సైనికులు రోమన్ సైన్యాన్ని చూసి వీరి సైన్యం చాల ఎక్కువగా ఉన్నది, మనం మాత్రం కేవలం 500ల మందిమే కావున మనం తిరిగి వెళ్ళిపోదాము, మన సైన్యంతో కలిసి యుద్ధం చేద్దాం అని అన్నారు. హజ్రత్ జిరార్ రజి వారితో మీరు శత్రుసైన్యాన్ని చూసి భయపడకండి. అల్లాహ్ తాలా అనేక సార్లు తక్కువ సైనికులకు ఎక్కువ సైన్యంపై విజయాన్ని ప్రసాదించాడు. కావున అతడు ఇప్పుడు కూడ మనకు సహాయం అందిస్తాడు. మిత్రులారా! తిరిగి వెళ్ళిపోవడం అంటే జిహాద్ నుండి పారిపోవడం అని అర్థం. ఈ చర్యను అల్లాహ్ తాలా ఏ మాత్రం ఇష్టపడడు. మీరు అరబ్ వీరత్వానికి, త్యాగస్ఫూర్తికే మచ్చను కల్గించాలని అనుకుంటున్నారా?. మీలో ఎవరైతే తిరిగి వెళ్ళాలని అనుకుంటున్నారో నిశ్చయముగా వారు తిరిగి వెళ్ళిపోవచ్చును. నేను మాత్రం యుద్ధం చేస్తాను. ఇస్లాం పేరును మారుమ్రోగిస్తాను. నేను పారిపోవడాన్ని అల్లాహ్ చూడడు అని అన్నారు.

ఆ తరువాత ముసల్మానులందరు ముక్త కంఠంతో మేము ఇస్లాం కోసం త్యాగమైపోతాము , వీరమరణంను పొందుతాము అని అన్నారు. అనగా యుద్ధానికి సిద్ధముగా ఉన్నాము అని అన్నారు. హజ్రద్ జిరార్ రజి సంతోషపడ్డారు. శత్రువులపై మూకుమ్మడిగా దాడి చేసి వారిని చెల్లా చెదురు చేయండి అని ఆదేశించారు. ముసల్మానులు మరియు హజ్రత్ జిరార్ రజిలు రోమన్ సైన్యంపై పదే పదే దాడులు చేస్తూ వీరోచితముగా పోరాడసాగారు. రోమన్ సేనాధిపతి కుమారుడు హజ్రత్ జిరార్ రజిపై దాడి చేశాడు. ఆ క్రమంలో అతడు భర్చీతో వారి ఎడమ చేతిపై పొడిచాడు. ఫలితముగా రక్తం కారసాగింది. ఒకక్షణం తరువాత వారు రజి అతని గుండెలో భర్చిని దించి అతనిని హతమార్చారు. వారి భర్చీ అతడి యదలో ఇరుక్కపోయింది. భర్చి విరిగిపోయింది. రోమన్ సైనికులు హజ్రత్ జిరార్ రజి చేతిలో ఏమి లేకపోవడాన్ని చూసి వారిపై దాడి చేసి వారిని బంధించారు. (ఇస్లామీ యుద్ధం, పుట 123-125, రఫీఖ్ అంజుమ్ మక్కి దారుల్ కుతుబుల్ లాహోర్) (మర్దానే అరబ్, భాగం 1, రచయిత అబ్దుల్ సత్తార్ హమ్దాని, పుట 206, అక్బర్ బుక్ సేలర్జ్ లాహోర్) ఎందుకనగా వారి చేతిలో ఆయుధం లేదు.

హజ్రత్‌జిరార్ రజి బంధించబడ్డారని తెలుసుకొని అనుచరులు చాలా బాధ పడ్డారు, ఆందోళన చెందారు. వారు చాలా సార్లు దాడులు చేశారు కాని వారిని విడిపించుకోలేక పోయారు. హజ్రత్ జిరార్ రజి బంధించబడిన వార్త హజ్రత్ ఖాలిద్ రజికు చేరుకున్నది. వారు రజి కూడ చాలా ఆందోళనకు గురైనారు. మిత్రులతో రోమన్ సైన్యంను గూర్చిన వివరాలు తెలుసుకొని హజ్రత్ అబూ ఉబైదహ్ రజితో దాడిని గూర్చి సలహాలు సంప్రదింపులు జరిపారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఇలా అన్నారు. దిమిష్కస్ ముట్టడికి తగిన ఏర్పాట్లు చేసి మీరు యుద్ధం పాల్గొనవచ్చును అని అన్నారు. ఆ సమయంలో హజ్రత్ అబూ ఉబైదహ్ రజి గారే సైన్యాధ్యక్షులుగా కొనసాగుచున్నారు. హజ్రత్ ఖాలిద్ రజి ముట్టడికి చెందిన పటిష్టమైన ఏర్పాట్లు చేసి తమ మిత్రులతో కలిసి శత్రువులను వెంబడించుటకు బయలుదేరినారు. శత్రువులు కనిపించగానే వెంటనే దాడి చేయాలని తమ సైనికులకు సూచించారు. ఒకవేళ వారు జిరార్ రజిను హతమార్చినచో మనం వారి రజిని విడిపించుకొని వద్దాం. ఒకవేళ జిరార్ రజి అమరుడైనచో దేవుని ప్రమాణం మనం వారితో పూర్తి స్థాయిలో ప్రతీకారం తీర్చుకుందాం అని అన్నారు. జిరార్ విషయంలో అల్లాహ్ తాలా మనకు ఎలాంటి విషాదాన్ని కల్గించడు అని నేను నమ్ముతున్నాను అని కూడ అన్నారు. ఆ క్రమంలోనే హజ్రత్ ఖాలిద్ రజి ఒక ఎరుపు రంగు గుర్రంపై మెరుస్తున్న ఒక పొడుగాటి భర్చీని చేత పట్టుకొని ఉన్న సైనికున్ని చూశారు. అతని వస్త్రాలంకరణ అతని వీరత్వాన్ని, విజ్ఞతను, మరియు యుద్ధ నైపుణ్యాన్ని తెల్పుచున్నాయి. కవచంపై దుస్తువులను ధరించారు. శరీరం మరియు ముఖం మొత్తం కప్పిఉన్నది. సైన్యానికి ముందు వరుసలో ఉన్నారు.

హజ్రత్ ఖాలిద్ రజి బహుశా ఆ సైనికుడు ఎవరో తెలిసినచో బాగుండును అని భావించారు. దేవుని ప్రమాణం! ఈ వ్యక్తి చాలా వీరుడిగా, ధీరుడిగా కనిపిస్తున్నాడు. అందరు అతని వెనుకాలే వెళ్ళుచున్నారు. ఇస్లామీయ సైన్యం శత్రువుల సమీపంనకు చేరుకోగా ఆ గుర్రపు స్వారీ సైనికుడు రోమన్ సైన్యంపై గ్రద్ద పక్షిపిల్లలపై దాడి చేస్తున్నట్లుగా దాడి చేయడాన్ని చూశారు. అతని ఒక్క దాడియే శత్రువుల వరుసలను చెల్లా చెదురు చేసింది. శవాలు కుప్పలుగా పడిపోయాయి. ముందుకు వెళ్ళుతూ వెళ్ళుతూ శత్రువుల మధ్యలోకి చేరుకున్నారు. అతడు తన ప్రాణాలను అర్పించాలని నిశ్చయించుకున్నాడు కావున మరల వెనుదిరిగి శత్రువులపై దాడి చేస్తూ వారిని చీల్చుకుంటూ ఇంకా ముందుకు వెళ్ళిపోయాడు. ఎదురువచ్చిన ప్రతి ఒక్కరిని ముక్కలు ముక్కలు చేయసాగాడు. కొందరు అతనినే ఖాలిద్ గా భావించ సాగారు. రాఫిఅ ఆశ్చర్యంతో ఖాలిద్‌తో ఇతడు ఎవరు? అని అడిగారు. హజ్రత్ ఖాలిద్ రజి అతడు ఎవరో నాకు కూడ తెలియదు, ఇతడు ఎవరో తెలుసుకోవాలని నేను కూడ ఆశ్చర్యపోతున్నాను అని సమాధానం ఇచ్చారు.

హజ్రత్ ఖాలిద్ రజి సైన్యం ముందు నిలబడి ఉండగా ఆ వ్యక్తి మరల రోమన్ సైనికుల మధ్యలో నుండి బయటికి వచ్చాడు. రోమన్ సైనికులలో ఎవరు కూడ అతని ముందుకు రావడానికి సాహసించడం లేదు. ఇతడు ఒక్కడే ఎంతో మంది రోమన్ సైనికులతో పోరాడుతూ రోమన్‌ల మధ్యలోకి చేరుకుంటున్నాడు. ఆ క్రమంలోనే హజ్రత్ ఖాలిద్ రజి దాడి చేసి అతనిని శత్రువుల మధ్యలో నుండి బయటికి తీసుకవచ్చారు. అలా ఆ వ్యక్తి ఇస్లామీయ సైన్యంలోకి చేరుకున్నాడు. హజ్రత్ ఖాలిద్ రజి అతనితో ఇలా అన్నారు:. నీవు నీ కోపాన్ని అల్లాహ్ శత్రువులపై చూపుతున్నావు. నీవు ఎవరివో చెప్పుము? అని అడిగారు. ఆ వ్యక్తి ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. మరల యుద్ధం కోసం సిద్ధమైనారు. హజ్రత్ ఖాలిద్ రజి మరల ఇలా ప్రశ్నించారు. ఓ దేవుని దాసుడా! నీవు ముసల్మానులను ఒక ఆశ్చర్యానికి గురి చేశావు. నీవు ఇంతగా పోరాడుచున్నావు. ఇంతకి ఎవరు నీవు? అని అడిగారు. హజ్రత్ ఖాలిద్ రజి పదే పదే ప్రశ్నించడం వలన వారు ఇలా సమాధానం ఇచ్చారు. నేను అవిధేయత వలన సమాధానం చెప్పడం లేదని భావించవద్దు. నేను అవిధేయుడిని అయినందుకే సమాధానం ఇవ్వడం లేదని ఆలోచించకండి. నేను సిగ్గు వలన చెప్పలేక పోవుచున్నాను. నేను పురుషుడిని కాదు, మహిళను.

మహిళలు కూడ ఈ రకముగా వీరత్వాన్ని ప్రదర్శించారు. నా మనస్సుకు కల్గిన గాయమే నన్ను ఈ యుద్ధానికి ప్రేరేపించింది అని తెల్పింది. అందుకు ఖాలిద్ రజి నీవు ఏ ఇంటి ఆడపడుచువి? అని అడిగారు. అప్పుడు ఆమే నేను జిరార్ చెల్లెలిని. ఖౌల బిన్త్ అజ్వర్‌ను. నా సోదరుడు బంధించబడ్డాడు అని తెలియగానే నేను మీరు చూస్తున్నట్లుగా యుద్ధానికి దిగాను అని చెప్పారు. హజ్రత్ ఖాలిద్ రజి ఆ సమాధానం వినిఇలా అన్నారు. మనం అందరం కలిసి మూకుమ్మడిగా దాడి చేయాలి. అల్లాహ్ తాలా జిరార్‌ను విడిపిస్తాడు అనే నమ్మకాన్ని ఏర్పర్చుకొనుము. హజ్రత్ ఖౌలా రజి ఇలా తెలిపారు. నేను కూడ దాడులు చేస్తాను. ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి పూర్తి బలంతో దాడులు చేశారు. రోమన్ సైన్యం నిలబడలేక పోయింది. వారి సైన్యం చెల్లా చెదురైనది. హజ్రత్ రాఫిఅ రజి వీరత్వంను ప్రదర్శించారు. ముసల్మానులు మరొసారి మూకుమ్మడిగా దాడి చేయుటకు సిద్ధపడ్డారు. అనుకోకుండా శత్రువు సైన్యం నుండి కొంత మంది అభయాన్ని కోరుతూ వారి వైపు వచ్చారు. హజ్రత్ ఖాలిద్ రజి వారికి అభయాన్ని ఇవ్వండి, వారిని నా వద్దకు తీసుకరండి అని అన్నారు. ఆ తరువాత ఖాలిద్ రజి వారిని మీరుఎవరు? అని అడిగారు. అందుకు వారు మేము రోమన్ సైనికులం హిమస్ నగరానికి చెందిన వారము మేము మీతో సంధిని కుదుర్చుకొనుటకు వచ్చాము అని తెలిపారు. హజ్రత్ ఖాలిద్ రజి హిమస్ చేరుకున్న తరువాతయే మీకు అభయాన్ని ఇవ్వబడును , సమయానికి ముందే మేము మీతో సంధి చేసుకోలేము. కాని అభయాన్ని ఇస్తున్నాము అని అన్నారు. అల్లాహ్ తాలా తీర్మాణం వలన మాకు విజయం లభించినచో అప్పుడు ఈ అంశంను గూర్చి అక్కడ మాట్లాడుకుందాం అని అన్నారు. కాని ముందుగా మాకు ఒక విషయాన్ని తెల్పండి. మీ నాయకుడి కుమారుడిని చంపిన మా వీరుడిని గూర్చి మీకేమైన తెలుసా? లేదా? అని అడిగారు. అందుకు వారు బహుశా మీరు బట్టలు లేకుండా ఉన్నటు వంటి వ్యక్తిని గూర్చియే అడుగుతున్నారా? అతడు మా సైనికులలో చాలా మందిని హతమార్చినాడు. మా నాయకుడి కుమారుడిని కూడ

చంపారు. అందుకు ఖాలిద్ రజి అవును వారిని గూర్చియే అని అడిగారు. అప్పుడు వారు అతనిని బంధించి వర్దాన్ వద్దకు పంపగా, వర్దాన్ వారిని 100 సైనికులతో కలిసి హిమస్ నగరానికి పంపించాడు. అక్కడ చక్రవర్తి ఉన్నాడు అని అన్నారు.

ఈ వార్త వినగానే హజ్రత్ ఖాలిద్ రజి చాలా సంతోషించారు. హజ్రత్ రాఫిఅ రజిను పిలిపించి ఇలా అన్నారు. నీకు దారులు బాగా తెలుసు. కావున నీకు నచ్చిన కొంత మందిని తీసుకొని నీవు హమస్‌కు చేరుకొనుము. ముందుగా హజ్రత్ జిరార్ రజిను విడిపించుము. ఫలితముగా నీ దేవుని వద్ద నీవు అందుకు ప్రతిఫలాన్ని పొందుము అని అన్నారు. హజ్రత్ రాఫిఅ రజి 100 మంది సైనికులను తీసుకొని బయలుదేరుచుండగానే హజ్రత్ ఖౌల రజి హజ్రత్ ఖాలిద్ రజిను వేడుకొని తాను కూడ బయలు దేరుటకు అనుమతిని పొందినది. అందరు హజ్రత్ రాఫిఅ నాయకత్వంలో హజ్రత్ జిరార్ రజిను విడిపించుటకు హిమస్‌కు బయలు దేరినారు. హజ్రత్ రాఫిఅ రజి వేగంగా బయలు దేరినారు. ఒక చోటుకు చేరుకొని వారు తమ మిత్రులతో ఇలా అన్నారు. సంతోషించండి. మన శత్రువులు ఇంకా ముందుకు వెళ్ళలేదు. అక్కడ వారు ఒక బృందాన్ని నిలిపారు. వారు అలా మాట్లాడుకొను చుండగానే దుమ్ము దూళి ఆకాశంలో ఎగరం కనిపించింది. హజ్రత్ రాఫిఅ రజి ముసల్మానులను సిద్ధముగా ఉండమని హెచ్చరించారు. ముసల్మానులు సిద్ధముగా ఉండగానే రోమన్‌లు అక్కడికి చేరుకున్నారు. హజ్రత్ జిరార్ రజి వారి చేరలోనే బంధిగా ఉన్నారు. బాధతో ఈ పద్యాలను చదువుతున్నారు. " ఓ గూడాచారి! నేను బంధించబడ్డాను అనే విషయాన్ని నా జాతి వారికి మరియు ఖౌలాకు తెలియజేయుము. సిరియాకు చెందిన అవిశ్వాసులు , అధర్మికులు నా చుట్టు గుమికూడారు. అందరు కవచాలను ధరించి ఉన్నారు. ఓ మనసా! నీవు బాధతో, ఈర్ష్యతో మరణించుము. ఓ విజయతిలకం దిద్దుకున్న కన్నీరా! నా చెంపలను నీవు తడుపుము. " ఈ పద్యాన్ని చదువుచున్నారు. దాని అర్థం ఇది. హజ్రత్ ఖౌల రజి గట్టిగా సమాధానం ఇచ్చింది. నీ దుఆ స్వీకరించబడింది. దేవుని సహాయం అందినది. నేను నీ సోదరి ఖౌలను. ఈ సమాధానం తరువాత వారు చాలా గట్టిగా తక్బీర్ పలుకుతూ దాడులు చేశారు. మిగిలిన ముసల్మానులు కూడ తక్బీర్ పలుకుతూ దాడులు చేశారు.

ముసల్మానులు ఆ బృందాన్ని ఆధీనంలోకి తీసుకున్నారు. అందరిని చంపారు. హజ్రత్ జిరార్ రజిను అల్లాహ్ తాలా విడిపించాడు. ముసల్మానులకు యుద్ధ సంపద లభించింది. హజ్రత్ ఖౌల రజి తమ చేతులతో తమ సోదరుడి కట్లను విప్పింది. ఆపై సలాంలు తెలిపారు. హజ్రత్ జిరార్ రజి తమ సోదరిని మెచ్చుకున్నారు. స్వాగతించారు. ఒక పొడుగాటి భర్చీని చేతిలోకి తీసుకున్నారు. ఒక గుర్రంపై స్వారి అయ్యారు. దేవుని కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ వీరు సంతోషంతో ఉన్నారు. అక్కడ హజ్రత్ ఖాలిద్ రజి తీవ్రమైన దాడి చేసి వర్దాన్‌ను ఓడించారు. వారందరు పారిపోయారు. ముసల్మానులు వారిని వెంబడించారు. ఆ క్రమంలో హజ్రత్ జిరార్ రజి మరియు ఇతర ముసల్మానులను కలుసుకున్నారు. విజయ వార్తను హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు చేరవేశారు. ఇక దిమిష్కన్‌ను జయించగలమనే నమ్మకం ముసల్మానులకు కల్గింది. (ఫుతూహాతే షామ్, ఫజల్ ముహమ్మద్ యూసుఫ్ జయీ, పుట 75-81, మక్తబ ఈమాన్ వ యకీన్)

మరోవైపు ఇస్లామీయ సైన్యం దిమిష్కన్‌లో ఉన్నది. కోటను ముట్టడించినది. బుస్రా నుండి హజ్రత్ అబ్బాద్ బిన్ సయీద్ రజి హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు వచ్చి అజ్నాదైన్ ప్రాంతంలో రోమన్‌ల 90 వేల సైన్యం ఉన్నదని తెలిపారు. హజ్రత్ ఖాలిద్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ రజితో సంప్రదింపులు జరుపగా, వారు ఇలా అన్నారు. మన సైన్యం సిరియా దేశంలో అనేక నగరాలలో ఉన్నది. కావున వారందరిని అజ్నాదైన్‌కు చేరుకొని మనతో కలిసి పొమ్మని వారికి లేఖలు వ్రాయండి అని సూచించారు. మనం కూడ దిమిష్కన్ ముట్టడిని వదిలివేసి అజ్నాదైన్‌కు బయలు దేరుదాం అని అన్నారు. (మర్దానే అరబ్, భాగం 1, అబ్దుసత్తార్ హమ్దాని, పుట 214, అక్బర్ బుక్ సేలర్జ్ లాహౌర్)

హిరఖ్‌ల్‌కు వర్దాన్ ఓటమిని గూర్చిన వార్త అందడంతోపాటు అతని కుమారుడు చనిపోయిన విషయం కూడ చాలా వివరంగా తెలిసింది. కావున హిరఖ్‌ల్ అతనిని తిట్టుతూ, మందలిస్తూ లేఖ వ్రాసాడు. నగ్నంగా ఉండే, ఆకలి దప్పికలకు అలమటించే అరబ్‌లు నిన్ను ఓడించారని, నీ కుమారుడిని చంపారనే విషయం నాకు తెలిసింది. మసీహ్ నీ కుమారుడిని గాని, నిన్ను గాని కరుణించలేదు. నీ ధైర్య సాహసాలను గూర్చి నేను విన్నందున నేను ఇప్పుడు నిన్ను వదిలి వేస్తున్నాను. లేనిచో నిన్ను హత్య చేసేవాడిని. మొత్తానికి జరిగిందేదో జరిగింది. నేను అజ్నాదైన్ నగరానికి 90వేల సైన్యాన్ని పంపాను. ఆ సైన్యానికి నిన్నే సైన్యాధిపతిగా నియమిస్తున్నాను.

(ఫుతూహాతే షామ్, ఫజల్ ముహమ్మద్ యూసుఫ్ జయి, పుట 81, మక్తబ, ఈమాన్ వ యకీన్)

హజ్రత్ ఖాలిద్ రజి దిమిష్కన్ ముట్టడిని వదిలివేసి అజ్నాదైన్ వైపు బయలు దేరమని సైన్యాన్ని ఆదేశించారు. ఆదేశం అందడంతోనే ముసల్మానులు వెంటనే గుడారాలను ఖాళీ చేశారు. సామాగ్రిని ఒంటెలపై ఎక్కించారు. యుద్ధ సంపదగా లభించిన ఒంటెలను, సంపదను, ఆహార సామాగ్రితో కూడిన ఒంటెలను మహిళలను, పిల్లలను సైన్యం వెనుకాల పంపించసాగారు. మిగిలిన వారినందరిని సైన్యం ముందు ఉంచారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఇలా అన్నారు. నేను మహిళలు మరియు పిల్లలతో పాటు సైన్యం వెనుక భాగంలో ఉంటాను. మీరు అనగా హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైన్యం ముందు భాగంలో ఉండమని సూచించారు. అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఇలా అన్నారు. వర్దాన్ తన సైన్యాన్ని తీసుకొని అజ్నాదైన్ నుండి దిమిష్కన్‌వైపు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సైన్యం ఎదురు ఎదురు పడవచ్చును. ఒకవేళ నీవు సైన్యానికి ముందు ఉన్నచో నీవు వారిని అడ్డుకోగలవు, వారితో యుద్ధం చేయగలవు. కావున నీవు సైన్యానికి ముందు భాగంలో ఉండుము. నేను వెనుక భాగంలో ఉంటాను అని అన్నారు. హజ్రత్ ఖాలిద్ రజి ఇలా అన్నారు. మీ అభిప్రాయం ప్రకారం నేను నడుచుకుంటాను. అంతేగాని మీ అభిప్రాయానికి భిన్నముగా నడుచుకోను అని అన్నారు. ఇస్లామీయ సైన్యం దిమిష్కన్ ముట్టడిని వదిలి బయలు దేరుచుండగా దిమిష్కన్ ప్రజలు సంతోషంతో ఎగిరి గంతులు వేయసాగారు. చప్పట్లు కొడుతూ తమ ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. దిమిష్కన్ ప్రజలు ఇస్లామీయ సైన్యం బయలుదేరుటకు అనేక కారణాలను ఊహించుకోసాగారు. కొందరు " అజ్నా దైన్‌లో మన పెద్ద సైన్యం ఏకమైన సమాచారంను విని ముసల్మానులు సిరియా దేశాన్ని వీడి తమ ఇతర ప్రాంతాలలో ఉన్నటు వంటి సైన్యం వద్దకు వెళ్ళుతున్నారు అని అన్నారు. ముట్టడితో అలసిపోయిన ముసల్మానులు ఇతర ప్రాంతంలో యుద్ధానికి బయలుదేరినారు అని కొందరు అన్నారు. మరి కొందరైతే హిజాజ్ దేశాల వైపు పారిపోతున్నారు. వెనుదిరిగి పోతున్నారు అని కూడ చెప్పుకోసాగారు.

(మర్దానే అరబ్, భాగం 1, అబ్దుసత్తార్ హమ్దాని, పుట 216-217, అక్బర్ బుక్ సేలర్జ్ లాహౌర్)

దిమిష్కన్ ప్రజలందరు బూలూస్ అనే ఒక వ్యక్తి వద్ద సమావేశమయ్యారు. అతడు గతంలో ఎన్నడు ఏ యుద్ధంలో కూడ అనుచరుల ముందుకు రాలేదు. ఈ వ్యక్తి హిరఖ్‌ల్ యొక్క ఎంతో నమ్మకమైన, గొప్ప పలుకుబడి గల విల్లుకారుడు. దిమష్కన్ ప్రజలు ఆ వ్యక్తిని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. అన్ని రకాల ఆశలను చూపి అతనిని యుద్ధం కోసం సిద్ధం చేశారు. అంతేగాకా వారందరు తాము యుద్ధ మైదానాన్ని వీడి పారిపోమని కూడ ప్రమాణం చేశారు. ఎవరైన యుద్ధ మైదానం నుండి పారిపోయినచో అతనిని హత్య చేయు అధికారాన్ని కూడ ఆ వ్యక్తికి కల్పించారు. ఈ వాగ్దానాలు ప్రమాణాలు పూర్తి అయిన తరువాత బూలూస్ ఇంట్లోకి వెళ్ళి కవచాన్ని ధరించసాగాడు. భార్య అతనిని చూసి ఎక్కడి వెళ్ళుతున్నావు? అని అడిగింది. అందుకు బూలూస్ దిమష్కన్ వారు నన్ను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. కావున నేను అరబ్‌లతో పోరాడుటకు వెళ్ళుచున్నాను అని సమాధానం ఇచ్చారు.

అందుకు అతని భార్య అలా వెళ్ళకుము, ఇంట్లోనే కూర్చొనుము. మీకు అరబ్‌లతో యుద్ధం చేసే సామార్ధ్యం లేదు. మీరు అనవసరంగా వారిని కదిలించ కండి. నేను ఈ రోజే ఒక కలను చూశాను. నీ చేతిలో ఒక బాణము ఉన్నది. దానితో నీవు పక్షులను వేటాడుతున్నావు. కొన్ని పక్షులు గాయపడి క్రిందపడిపోయాయి. కాని మరల లేచి ఎగురుతున్నాయి. నేను ఆశ్చర్యపోతున్నాను. కలలోనే మరల ఇలా చూశాను. ఒక్కసారిగా పై నుండి డేగ వచ్చింది. ఒకటి కాదు చాలా డేగలు వచ్చిపడ్డాయి. మీలో ఏ ఒక్కరిని వదలకుండా అందరిని చంపాయి అని వినిపించింది. అప్పుడు బూలూస్ నీవు నన్ను కూడ కలలో చూశావా? అని అడిగారు. అందుకు ఆమే అవును అని సమాధానమిచ్చింది. డేగ బలంగా ఒక్కసారి నిన్ను ముక్కుతో పొడవగా నీవు స్పృహ తప్పి పడిపోయావు అని అంది. బూలూస్ ఆ మాటలు విని కోసంతో తన భార్య చెంపపై కొట్టాడు. ఆపై ఇలా అన్నాడు. నీకు కూడ అరబ్‌ల భయం పట్టుకుంది. అందుకే కలలో కూడ భయంకరంగా చూస్తున్నావు. నీవు భయపడకు. వాళ్ళ నాయకుడిని నేను నీకు సేవకుడిగా పట్టుకొని వస్తాను. అతని సైన్యాన్ని మేకలను, పందులను కాయుటకు తీసుకవస్తాను అని అన్నాడు.

బూలూస్ 6వేల గుర్రపు సైన్యాన్ని, 10 వేల సాధారణ సైనికులను తీసుకొని వేగంగా ముసల్మానుల వెనుకాల ముసల్మానులతో యుద్ధం చేయుటకు బయలు దేరినాడు. ఇస్లామీయ సైనికులు మహిళలు, పిల్లలు, సంపద మరియు జంతువులు వాటితో పాటు హజ్రత్ అబూ ఉబైదహ్ రజితో ఉన్నటు వంటి ఒక వెయ్యి మంది

సైనికులను వెంబడించసాగాడు. ముసల్మానులు కూడ యుద్ధానికి సిద్ధముగా ఉన్నారు. చూస్తుండగానే అవిశ్వాసులు చేరుకున్నారు. బూలూస్ అందరి కంటే ముందున్నాడు. అతడు ఒక్కసారిగా తన 6వేల మంది సైనికులతో హజ్రత్ అబూ ఉబైదహ్ రజిపై దాడి చేశాడు. బూలూస్ సోదరుడు బుతురుస్ సాధారణ సైనికులతో మహిళలపై దాడి చేశాడు. కొంత మంది మహిళలను బంధించి దిమిష్కస్ వైపు తిరుగు ప్రయాణమైయ్యాడు. ఒక ప్రాంతానికి చేరుకొని తన సోదరుడి కోసం వేచి ఉన్నాడు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఈ విపత్తును చూసి ఖాలిద్ అభిప్రాయమే సరైనది. అతడు సైన్యం వెనకాలే ఉండవలసింది అని అనుకున్నారు. మరోవైపు మహిళలు, పిల్లలు ఏడ్వసాగారు. అటు వైపు 1000 మంది సైనికులు ఎంతో విరోచితముగా శత్రువులతో పోరాడుచున్నారు. బూలూస్ హజ్రత్ అబూ ఉబైదహ్ రజి పదే పదే దాడి చేయసాగాడు. వారు రజి కూడ బలమైన దాడులు చేశారు. హజ్రత్ సుహైల్ వేగవంతమైన గుర్రంపై ప్రయాణిస్తూ హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు చేరుకున్నారు. జరిగిన విషయాన్ని తెలియజేశారు. హజ్రత్ ఖాలిద్ రజి ఇన్నా లిల్లాహి చదివారు. వారు హజ్రత్ రాఫిఅ రజి మరియు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజికు 1000 మంది సైనికులను ఇచ్చి పిల్లలు మరియు మహిళలను కాపాడమని పంపారు. ఆ తరువాత హజ్రత్ జిరార్ రజి మరో 1000 మంది సైనికులను ఇచ్చి వారిని కూడ పంపారు. ఆ తరువాత వారు రజి కూడ స్వయముగా మిగిలిన సైన్యాన్ని తీసుకొని శత్రువులతో పోరాడుటకు బయలుదేరినారు. ఒకవైపు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి బూలూస్‌తో యుద్ధం చేస్తున్నారు. అంతలోనే ఇతర ప్రాంతాల నుండి వస్తున్న ఇస్లామీయ సైన్యం కూడ అక్కడికి చేరుకున్నది. వారు ఎంత బలంగా దాడి చేశారనగా దిమిష్కస్ నుండి వచ్చి యుద్ధం చేస్తున్న రోమన్‌లకు ఇక మరణం తప్పదని అర్థమైపోయింది. హజ్రత్ జిరార్ రజి మండుతున్న నిప్పుకణం వలే బూలూస్ వైపు దూసుక వచ్చారు. బూలూస్ వారి రజిని చూడగానే గుర్తించి భయంతో వణికిపోయాడు. బూలూస్ గుర్రాన్ని వదిలి ఉట్టి కాళ్ళతో పారిపోసాగాడు. హజ్రత్ జిరార్ రజి కూడ అతనిని వెంబడించారు. అతనిని ప్రాణాలతో పట్టుకొని బంధించారు. ఆ యుద్ధంలో అవిశ్వాసుల 6వేల మంది సైనికులలో కష్టముగా 100 మంది ప్రాణాలతో ఉండవచ్చును. హజ్రత్ జిరార్ రజి ఆందోళన చెందసాగారు. ఎందుకనగా హజ్రత్ ఖౌల రజి కూడ బంధించబడింది. హజ్రత్ ఖాలిద్ రజి వారితో భయపడకుము, మనం వారి నాయకున్ని పట్టుకున్నాము . కావున అతనికి బదులుగా వారు మన బంధీలను సులువుగా విడిచిపెడుతారు అని ధైర్యానిచ్చారు.

హజ్రత్ ఖాలిద్ రజి 2000ల మంది సైనికులను తన వెంట తీసుకొని మహిళల రక్షణ కొరకు మిగిలిన సైన్యాన్ని హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు అప్పగించారు. ఆపై స్వయముగా బంధి చేయబడిన మహిళలను అన్వేషిస్తూ బయలు దేరినారు. శత్రువులు ముసల్మాను మహిళలను బంధించి తీసుకవెళ్ళిన ప్రాంతానికి వారు రజి చాలా వేగంగా చేరుకున్నారు. అటు వైపు చూడగా అక్కడ దుమ్ము దూళి ఎగురుతూ కనిపించింది. ఇక్కడ ఎలాంటి యుద్ధం జరుగుతుంది? అని వారు ఆశ్చర్యపోయారు. వివరాలు తెలుసుకోగా ఈ విషయం తెలిసింది. బూలూస్ సోదరుడు బుత్‌రస్ మహిళలను బంధించి నది ప్రక్కన తన సోదరుడి కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ క్రమంలో వారు మహిళలను పంచుకోవడం మొదలు పెట్టారు. బుతురస్ ఖౌలను గూర్చి ఈమే నాది అని అన్నాడు. అతడు మహిళలందరిని ఒక గుడారంలో బంధించారు. ఆపై వారు విశ్రాంతి తీసుకోసాగారు. వారు బూలూస్ కోసం ఎదురుచూస్తున్నారు. ఆ మహిళలలో అధికులు వీరవనితలు మరియు గుర్రపు స్వారి చేయువారు గలరు. పైగా వారు అన్ని రకాల యుద్ధ విద్యల అవగాహన కల్గియున్నారు. కావున వారందరు పరస్పరం ఏకమయ్యారు. హజ్రత్ ఖౌల రజి వారిని ఉద్దేశించి ఇలా అన్నారు. ఓ హీంయర్ తెగకు చెందిన కుమార్తెలారా! ఓ తబ్ తెగకు చెందిన ప్రముఖులారా! రోమన్ అవిశ్వాసులు మిమ్ములను బానిసలుగా చేసుకోవడాన్ని మీరు ఇష్టపడుతున్నారా? మీ వీరత్వం ఎక్కడికి పోయింది?. అరబ్‌లు తమ సమావేశాలలో గొప్పగా చెప్పుకునే మీ పౌరుషం ఎక్కడికి పోయింది?. నేను మిమ్ములను పౌరుష రహితముగా, వీరవనితరహితముగా, నిస్సహాయులుగా చూస్తున్నందుకు నేను చింతిస్తున్నాను. రాబోయే ఆపద కన్న మీ మరణం గొప్పది.

ఆ ప్రసంగాన్ని విన్న ఒక అనుచరురాలు ఇలా అన్నారు: ఓ ఖౌల! నీవు చెప్పినది నిజమే. కాని మనం బంధీలుగా ఉన్నాము. ఇప్పుడు ఏం చేద్దాం?. మన చేతిలో భర్చీలు గాని, ఖడ్గాలు గాని లేవు. మనం ఏమి చేయగలము?. ఆయుధాలు లేవు, గుర్రాలు లేవు. ఊహించని సమయంలో మనలను బంధించారు. హజ్రత్ ఖౌల రజి ఇలా అన్నారు. తెలివితో మాట్లాడుము. గుడారాల స్థంభాలున్నాయి కదా!. వాటిని ఊడదీసి ఈ దుష్టులపై దాడులు చేద్దాం. పై నుండి అల్లాహ్‌యే సహాయం చేయును. మనకు విజయం చేకూరుతుంది. లేదా వీరమరణం లభిస్తుంది. అని అన్నారు. అప్పుడు మహిళలందరు గుడారాల స్థంభాలను ఊడదీసి ఒక్కొక్కరు ఒక్కదానిని పట్టుకున్నారు. హజ్రత్ ఖౌల రజి కూడ ఒక కర్ర స్థంభాన్ని పట్టుకొని ముందుకు కదిలారు.

హజ్రత్ ఖౌల రజి మహిళలతో గొలుసు కళ్ళెముల వలే ఒకటిగా ఉండండి, చెల్లా చెదురు కాకండి. లేనిచో అందరు చనిపోతారు అని అన్నారు. ఆ తరువాత హజ్రత్ ఖౌల రజి ముందుకు వచ్చి ఒక రోమన్ సైనికుడిని హతమార్చారు. రోమన్ సైనికులు ఆ మహిళల ధైర్యాన్ని సాహసాన్ని చూసి ఆశ్చర్యపోయారు. బుతురుస్ వారితో ఓ దుష్టులారా! ఏం జరుగుతుంది?.అని అడిగాడు. అందుకు ఒక అనుచరురాలు " ఈ రోజు మేము మీతో ఈ కర్ర స్థంభాలతోనే మీ మెదడులను చక్కబెడుతాము. మిమ్ముల హతమార్చి మా మహిళల గౌరవాన్ని కాపాడుకుంటాము" అని అన్నారు. అందుకు బుతురస్ మహిళలను ప్రాణాలతో పట్టుకోవాలని ఆదేశించాడు. ప్రత్యేకించి హజ్రత్ ఖౌల రజిను ప్రాణాలతో పట్టుకోవాలని ఆదేశించాడు. నలువైపుల నుండి 3వేల మంది రోమన్ సైనికులు గుమిగూడారు. కాని ఏ సైనికుడు కూడ ఏ మహిళ వద్దకు చేరలేక పోయాడు. ఎవరైన ముందుకు వచ్చినచో మహిళలు వారి గుర్రాలను, వారిని హతమార్చేవారు. అలా 30 మంది సైనికులను వారు హతమార్చారు.

బుత్‌రుస్ ఆ దృశ్యాన్ని చూసి మండిపోసాగాడు. గుర్రం నుండి క్రిందికి దిగాడు. తన సైనికులతో కలిసి ఖడ్గంను చేత పట్టుకొని దాడి చేయసాగాడు. కాని మహిళలందరు ఒకే చోట ఉన్నారు. అందరిని ఎదుర్కొన్నారు. కావున ఎవరు వారి వరకు చేరలేక పోయారు. హజ్రత్ ఖౌల రజిను ఉద్దేశించి బుత్‌రస్ ఇలా అన్నాడు. ఓ ఖౌల రజినీ ప్రాణాలను కాపాడుకో. నేను నిన్ను గౌరవిస్తాను. నా మనస్సులో కూడ నీ గురించి చాలా ఆలోచనలు ఉన్నాయి. రాజు లాంటి నేను నీ భర్తగా ఉండడం, నా ఆస్తి మొత్తం నీ ఆస్తిగా ఉండడం నీకు ఇష్టంలేదా?. హజ్రత్ ఖౌల రజి ఇలా సమాధానం ఇచ్చారు. ఓ దుష్టుడా!. దేవుని ప్రమాణం! ఒకవేళ నాకు అవకాశం వచ్చినచో నీ తలను ఈ కర్రతోనే పగలగొడుతాను. దేవుని ప్రమాణం! నీవు నా మేకలను, ఒంటెలను మేపడం కూడ నాకు ఇష్టం లేదు. అలాంటి నీవు నేను సమానం అని పలుకుతున్నావా?. అప్పుడు బుత్‌రుస్ తన సైన్యంతో వారందరిని హతమార్చండి అని అన్నాడు. సైనికులు మరల సిద్ధమైనారు. మరోసారి దాడి చేయాలని చూస్తుండగానే హజ్రత్ ఖాలిద్ రజి నాయకత్వంలో ముసల్మానులు అక్కడికి చేరుకున్నారు. వారి రజికి పరిస్థితులను గూర్చి, ఘటన గూర్చి తెలిసిపోయింది. మహిళల వీరత్వం, దాడిని చూసి ముసల్మానులు చాలా సంతోషించారు. ఆ తరువాత ముసల్మానులందరు రోమన్ సైనికుల చుట్టు ముట్టారు. ఒక్కసారిగా దాడి చేశారు. హజ్రత్ ఖౌల రజి గట్టిగా అల్లాహ్ సహాయం వచ్చింది, అల్లాహ్ కరుణించాడు అని అరిచారు. బుత్‌రస్‌కు ముసల్మానులను చూడగానే మతిపోయింది. పారిపోవుటకు ప్రయత్నించాడు. కాని అతడు పారిపోవడానికి ముందే అతని వైపు ఇద్దరు గుర్రపు స్వారి చేయుచు వచ్చారు. వారిలో ఒకరు హజ్రత్ ఖాలిద్ రజి మరొకరు హజ్రత్ జిరార్ రజి. జిరార్ రజి అతనిపై భర్చీ విసిరారు. బుత్‌రస్ గుర్రంపై నుండి క్రింద పడుతూ పడుతూ ఉండిపోయాడు. జిరార్ రజి రెండవసారి దాడి చేశారు. ఈ సారి అతడు నేలపై కుప్పకూలిపోయాడు. ముసల్మానులు చాలా మంది రోమన్ సైనికులను హతమార్చారు. మిగిలిన వారు దిమిష్కస్‌కు పారిపోయారు.

హజ్రత్ ఖాలిద్ రజి తిరిగి వెళ్ళిన తరువాత బూలూస్‌ను పిలిపించి ఇస్లాంను గూర్చిన సందేశాన్ని అందించారు. ఆపై ఇస్లాంను స్వీకరించినచో బాగుటుంది. లేనిచో నీ సోదరుడికి పట్టిన గతియే నీకు పడుతుంది అని తెలియజేశారు. అందుకు బూలూస్ నా సోదరుడికి ఏమైంది? అని అడిగాడు. ఖాలిద్ రజి అతడు హత్యచేయబడ్డాడు అని తెలిపారు. బూలూస్ తన సోదరుడి గురించి తెలుసుకొని ఇక జీవితానికి అర్థమేలేదు. కావున నన్ను కూడ నా సోదరుడి వద్దకు పంపండి అని అన్నాడు. కావున అతనిని కూడ హతమార్చడం జరిగింది. (ఫుతూహాతే షామ్, ఫజల్ ముహమ్మద్ యూసుఫ్ జయి, పుట 82-89, మక్తబ ఈమాన్వ యఖీన్).

మొత్తానికి ఇస్లామీయ సైన్యం అజ్నాదైన్‌లో ఏకమైంది. ఈ వివరణ ముందుగానే తెల్పడమైనది. దిమిష్కస్‌ను రెండవసారి ముట్టడి చేశారు. మొదటి సారి ముట్టడి చేసినప్పుడు మధ్యలోనే వదిలిపెట్టి వచ్చారు. ఇప్పుడు ఈ యుద్ధం తరువాత రెండవసారి దిమిష్కస్‌ను ముట్టడి చేశారు. దీనిని గూర్చి ఇలా గలదు. అజ్నాదైన్‌ను జయించిన తరువాత హజ్రత్ ఖాలిద్ రజి ఇస్లామీయ సైన్యాన్ని తీసుకొని దిమిష్కస్ వైపు రెండవసారి బయలుదేరినారు. దిమిష్కస్ ప్రజలకు అజ్నాదైన్‌లో రోమన్ సైన్యానికి ఓటిమి లభించిన విషయం ముందుగానే తెలిసింది. కాని ఇప్పుడు వారికి ఇస్లామీయ సైన్యం మరల దిమిష్కస్ వైపు వస్తుందని తెలియగానే వారిలో

ఆందోళన, భయం మొదలైనాయి. దిమిష్కస్ చుట్టు ప్రక్కల జీవనం సాగిస్తున్న ప్రజలు భయంతో కోటలోకి పరుగెత్తుకుంటూ వచ్చారు. కోటలో చాలా పెద్ద మొత్తంలో ధాన్యం, సామాగ్రిని ప్రోగు చేసుకున్నారు. ముసల్మానులు ముట్టడిచేసినచో చాలా రోజుల వరకు ధాన్యం కొరత ఉండకూడదని జాగ్రత పడ్డారు. అంతేగాకా ఆయుధాలు, యుద్ధ సామాగ్రిని కూడ ప్రోగు చేసుకున్నారు. కోట గోడలపై రాళ్ళు, ఢాలులు, బాణాలు, విల్లులు, దూరం వరకు విసిరే పరికాలను సమకూర్చుకున్నారు. తద్వారా ముట్టడి చేయువారిపై కోట గోడలపై నుండి దాడి చేయవచ్చునని భావించారు. ఇస్లామీయ సైన్యం దిమిష్కస్ సమీపంలో బస చేసింది. ఆ తరువాత ఇస్లామీయ సైన్యం ముందుకు వచ్చి కోటను ముట్టడి చేసింది. హజ్రత్ ఖాలిద్ రజిదిమిష్కస్ యొక్క అన్ని ద్వారాలపై నాయకులను వారి వారి సైన్యంతో నియమించారు.

(మర్దాన్ అరబ్, భాగం 1, అబ్దుసత్తార్ హమ్దాని, పుట 247, అక్బర్ బుక్ సేలర్జ్ లాహోర్)

ఆ సమయంలో తౌమా అనే వ్యక్తి దిమిష్కస్‌కు పాలకుడిగా కొనసాగుతున్నాడు. దిమిష్కస్ సంపన్నులు, నాయకులు, వివేకవంతులు తౌమాకు ఇస్లామీయ సైన్యాన్ని ఎదురించే శక్తి మీకులేదు. అందుకే మీరు హిరఖిల్‌నుండి సహాయాన్ని కోరండి లేదా ముసల్మానులతో సంధి చేసుకోండి, వారు కోరినది వారికి అప్పగించి, మీ ప్రాణాలను కాపాడుకోండి అని సలహా ఇచ్చారు. కాని తౌమా మాత్రం ఎంతో గర్వంగా, పొగరుగా నేను అరబ్‌లకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వను. నేను హిరఖిల్ చక్రవర్తి అల్లుడిని, యుద్ధ వ్యూహం తెలిసినవాడిని. నేను ఉండగా ముసల్మానులకు నగరంలో కాలుపెట్టుటకు కూడ ధైర్యం చాలదు అని అన్నాడు.

పాలకులు నచ్చజెప్పిన తరువాత తౌమా అతి త్వరలో హిరఖిల్ నుండి ఒక పెద్ద సైన్యం రాబోతుంది అని చెప్పి వారిని శాంతింపజేశాడు. తౌమా నలువైపుల నుండి ముసల్మానులపై బలమైన దాడులు చేయమని ఆదేశించాడు. ఆ దాడుల సమయంలోనే చాలా మంది ముసల్మానులకు తీవ్ర గాయాలైనాయి. హజ్రత్ అబ్బాన్ బిన్ సయీద్ రజి కూడ ఒక విషపూరితమైన బాణం తగిలింది. బాణం తగిలిన వెంటనే వారు ఆ గాయంపై తలపాగను చుట్టారు. కాని కొన్ని క్షణాలలోనే విషం వారి శరీరమంతట వ్యాపించింది. ఫలితముగా వారు స్పృహతప్పి పడిపోయారు. అక్కడే కొంత సమయంలోనే వీరమరణాన్ని పొందారు. హజ్రత్ అబ్బాన్ రజి గారి నిఖా అజ్నాదైన్ యుద్ధంలో హజ్రత్ ఉమ్మే అబ్బాన్‌తో జరిగింది. అప్పటికి వారి చేతిలో గోరింటాకు రంగు మరియు వారి తలపై అత్తర్ యొక్క సువాసన ఉన్నది. అనగా నూతన వివాహకులు. హజ్రత్ ఉమ్మే అబ్బాన్ రజి జిహాద్ కోసం ఎల్లప్పుడు ముందుండే అరబ్ వీరవనితలలో లెక్కింపబడేవారు. వారికి వారి భర్త మృతి చెందిన విషయం తెలియగానే వారు పరుగెత్తుకుంటూ, పడుతూ లేస్తూ వచ్చారు. ఆమె తన భర్త పార్థివదేహం ముందు ఎంతో సహనంతో, ఓర్పుతో బాధను దిగమింగుతూ నిలబడ్డారు. తన నోటి వెంట ఎలాంటి కృతజ్ఞత రహిత పదం వెలువడలేదు. తన భర్త దూరమైన బాధలో కొన్ని పద్యాలు చదివారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వారి జనాజ నమాజ్‌ను చదువించారు. సమాధి తరువాత హజ్రత్ ఉమ్మే అబ్బాన్ రజి తమ గుడారంలోకి ఒక దృఢ సంకల్పంతో, ఖచ్చితమైన లక్ష్యంతో చేరుకొని, తమ ఆయుధాన్ని చేతపట్టుకొని, తమ ముఖముపై వస్త్రమును కప్పుకొని తన భర్త చనిపోయిన ద్వారము వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో తౌమ ద్వారం వద్ద భీకర యుద్ధం కొనసాగుతున్నది. హజ్రత్ ఉమ్మే అబ్బాన్ రజి ఆయా ముసల్మానులలో కలిసిపోయి వారు కూడ భీకరమైన యుద్ధాన్ని చేశారు. వారు తమ బాణాలతో అనేక మంది రోమన్‌లను గాయపర్చి వారి మరణానికి కారకులైనారు. చివరికి సమయం చూసి తౌమ అంగరక్షకుడిపై గురి సంధించారు. అతని చేతిలో సిలువ ఉన్నది.

ఆ సిలువను బంగారంతో తయారు చేయించారు. దానిపై విలువైన వజ్ర వైడుర్యాలున్నాయి. సిలువను ఎత్తుకున్న వ్యక్తి రోమన్‌లకు యుద్ధం చేయాలని రెచ్చగొట్టేవాడు. సిలువను ఆధారం చేసుకొని విజయాన్ని, సఫలీకృతాన్ని కల్పించమని దుఆలు చేసేవాడు. హజ్రత్ ఉమ్మే అబ్బాన్ రజి గారి బాణము అతనికి తగలడంతోనే అతని చేతిలో నుండి సిలువ పడిపోయిందని, ముసల్మానుల చేతికి చిక్కిందని అతనికి అర్థమైంది.

సిలువ ముసల్మానుల చేతికి చిక్కిన దృశ్యాన్ని చూసిన తౌమా తమ మిత్రులతో కలిసి దానిని తీసుకపోవడానికి క్రిందికి దిగాడు. ద్వారాలు తెరిచి ముసల్మానులతో పోరాటం కొనసాగించాడు. ఆ సమయంలో కోటపై నుండి కూడ రోమన్ సైనికులు విరోచితముగా పోరాడసాగారు. ఆ సమయంలో ఉమ్మే అబ్బాన్ రజి అవకాశాన్ని చూసి తౌమ కంటిపై గురి పెట్టి బాణాన్ని వదిలారు. అతని కన్ను శాశ్వతముగా చూపును కోల్పోయింది. అందువలన తౌమ తన మిత్రులతో కలిసి తప్పని పరిస్థితులలో వెనుకడుగు వేశాడు. ఆ తరువాత అతడు కోటలోకి ప్రవేశించి కోట ద్వారాలను మూసివేశాడు. తౌమ దుస్థితిని చూసి దిమిష్కస్ ప్రజలు అందుకే అరబ్‌లతో యుద్ధం చేయడం మన నుండి కాని పని అని చెప్పాము. అరబ్‌లతో సంధి చేసుకొమ్మని కూడ సలహా ఇచ్చాము కాని మీరు వినలేదు అని అన్నారు. ఈ మాటలు వినగానే తౌమాకు ఇంకాకోపం పెరిగింది. ఆ కోపంలోనే అతడు తన మిత్రులతో నా ఒక్క కన్నుకు బదులుగా నేను వారి వెయ్యి కన్నులను పోగొడుతాను అని శపథం చేశాడు.

(మర్దానే అరబ్, భాగం 1, పుట 248-254, అబ్దుసత్తార్, అక్బర్ బుక్ సేలర్జ్ లాహోర్)

హిమస్ నుండి 20వేల మంది సైనికుల సహాయం అందుతుందని దిమిష్కస్ ప్రజలు భావించారు. (సయ్యదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి అలీ ముహమ్మద్ సేలాబి, పుట 724) కాని ఇస్లామీయ సైన్యం పన్నిన వ్యూహం ప్రకారం ఒక సైనిక పటాలంను దిమిష్కస్ మార్గంలో నియమించడం జరిగింది. ఫలితముగా వారు హిమస్ నుండి వచ్చే సైనిక సహాయాన్ని అక్కడే అడ్డుకున్నారు. ముసల్మానులు దిమిష్కస్‌ను చాలా కఠినముగా ముట్టడించారు. వాటిలో దాడులు, బాణాలు, విసురు యంత్రాల ద్వారా శత్రువులను చాలా ఆందోళనకు గురిచేశారు. దిమిష్కస్ ప్రజలకు ఇక ఎలాంటి సహాయం అందదు అని తెలిసిన తరువాత వారిలో పిరికితనం, భయం చోటు చేసుకున్నాయి. అందువలన వారు ఇక ఎలాంటి యుద్ధ ప్రయత్నం చేయలేదు. ముసల్మానుల మనస్సులో వారిని ఓడించాలనే తపన కూడ పెరిగిపోయింది.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట357-358, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

చలి కాలంలో ముసల్మానులు ముట్టడి బాధలను భరించలేరు అని దిమిష్కస్ ప్రజలు భావించారు. కాని ముసల్మానులు ఎంతో వీరత్వంను ప్రదర్శిస్తూ పోటిని కొనసాగిస్తూనే వచ్చారు. దిమిష్కస్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ఇళ్ళను ముసల్మానులు విశ్రాంతి మరియు సేద తీర్చుకోవడం కోసం ఉపయోగించుకోసాగారు. వారం పాటు విధుల కార్యక్రమములో సైనికులు వంతుల వారిగా పోరాటంలో పాల్గొనేవారు. ఒక బృందం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో మరొక బృందం పోరాటంలో పాల్గొనేది. ఇలా చాలా కాలం వరకు కొనసాగిన ముట్టడిని కూడ చాలా సులువుగా కొనసాగించారు. కాని ముసల్మానులు అంతటితోనే ఆగిపోలేదు. శత్రువుల వ్యవస్థలను నాశనం చేయడం కోసం వారి ప్రాంతాలను పర్యవేక్షించు, వారి యుద్ధ విధానాలను కొనసాగిస్తూనే వచ్చారు. ఆటంకాలను ఎదురించుటకు ఇంతటి సుదీర్ఘ ముట్టడికి చరమగీతం పాడుటకు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఒక అనువైన ప్రాంతాన్ని ఎంపికచేయుటలో సఫలీకృతులైనారు. ఆ ప్రాంతం నుండి దిమిష్కస్‌లోకి ప్రవేశించడం సాధ్యం.

ఈ ప్రాంతం దిమిష్కస్‌లోనే చాలా ఉత్తమమైన ప్రాంతం. ఆ ప్రాంతంలో గుంత చాలా లోతుగా ఉన్నది. అక్కడి నుండి లోపలికి ప్రవేశించడం చాలా కఠినమైన పని. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి దిమిష్కస్ నగరంలోకి ప్రవేశించుటకు పన్నిన ఉపాయం ఏమిటనగా కొన్ని త్రాళ్ళను జమా చేసి వాటి సహాయంతో కోటపైకి ఎక్కి, వాటి సహాయంతో కోటలోకి దిగుటకు వాటిని ముడులు వేస్తూ నిచ్చెనల తయారు చేశారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఏదో ఒక విధముగా 10వేల మంది రోమన్ సైనికులకు నాయకుడైన దిమిష్కస్ యొక్క బుత్‌రీఖ్ కు కొడుకు పుట్టాడనే విషయంతెలిసింది. ఒక సేనాధిపతికి కుమారుడు పుట్టాడు అనే విషయం తెలిసింది. కావున ప్రజలందరు ప్రత్యేకించి సేనాధిపతి అంగరక్షకులు కూడ విందు వినోధాలలో మునిగి ఉన్నారని కూడ తెలిసింది. ఈ క్రమంలో వారు కడుపు నిండా తిని తృప్తిగా పడుకున్నారు. అలా వారు తమ తమ బాధ్యతలను మర్చిపోయారు.

ఆ సమయంలోనే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి కొంత మంది మిత్రులతో కలిసి నీటి సంచుల సహాయంతో ఆ నీటి గుంతలను దాటి కోట గోడల వరకు చేరుకున్నారు. త్రాళ్ళను కోట బురుజలకు విసిరి నిచ్చేన పనికి వచ్చే విధముగా బలంగా ఇరికించారు. ఆ తరువాత చాలా త్రాళ్ళను కోటకు వ్రేలాడదీశారు. అలా ఆ త్రాళ్ళ సహాయంతో అనేక మంది ముసల్మానులు కోట గోడలపైకి చేరుకున్నారు. ఆ తరువాత లోనికి కూడ దిగి కోట ద్వారాల వద్దకు కూడ చేరుకున్నారు. ద్వారాపు గొళ్ళెములను ఖడ్గాలతో నరికివేశారు. అలా ఇస్లామీయ సైన్యం దిమిష్కస్‌లోనికి ప్రవేశించింది.

(సయ్యదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి అలీ ముహమ్మద్ సేలాబి, పుట 727-728, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్)

హజ్రత్ ఖాలిద్ రజిసైన్యం తూర్పు ద్వారంను ఆధీనపర్చుకున్నది. దానిని చూసి రోమన్‌లు భయభ్రాంతులై పడమర ద్వారం వద్ద ఉన్నటువంటి హజ్రత్

అబూ ఉబైదహ్ రజితో సంధికుదుర్చుకొనుటకు విన్నవించుకున్నారు. నిజానికి ముందుగా ముసల్మానులు సంధికి పిలిచినప్పుడు తిరస్కరించారు. మొండివైఖరిని ప్రదర్శించారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సంతోషంతో సంధికి అంగీకరించారు. దాంతో రోమన్‌లు కోట ద్వారాలన్నింటిని తెరిచారు. ముసల్మానులను త్వరత్వరగా లోనికి రమ్మని కోరారు. అంతేగాకా తూర్పు ద్వారం వద్ద జరుగుతున్న దాడిని అనగా హజ్రత్ ఖాలిద్ రజినుండి కాపాడమని వేడుకున్నారు. మొత్తానికి ముసల్మానులందరు అన్ని ద్వారాల ద్వారా శాంతియుతముగా నగరంలోకి ప్రవేశించారు. హజ్రత్ ఖాలిద్ రజి తన ద్వారం గుండా యుద్ధం చేస్తూ నగరంలోకి ప్రవేశించారు. హజ్రత్ ఖాలిద్ రజి మిగిలిన నలుగురు ఇస్లామీయ సేనాధిపతులు నగరం నడిబొడ్డున పరస్పరం కలుసుకున్నారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి దిమిష్కస్ నగరపు కొంత భాగాన్ని యుద్ధం చేస్తూ జయించినప్పటికి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సంధిని అంగీకరించారు కావున జయించబడిన ప్రాంతీయులు కూడ సంధి నిబంధనలను అంగీకరించారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 357-358, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) ( అల్ ఫారూఖ్ షిబ్లీ నుఅమాని పుట 106-107, ప్రచురణ ఇదారహ్ ఇస్లామీయాత్ 2004)

ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టీకరించవలసి ఉన్నది. అదే మనగా కొంత మంది చరిత్ర కారులు హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో దిమిష్కస్ జయించబడిందని పేర్కొన్నారు. కాని దిమిష్కస్ యొక్క ఈ యుద్ధం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ఖిలాఫత్ కాలంలో ప్రారంభమైనది. కాని విజయ వార్త మదీనాకు చేరుకునే సమయానికి హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందారు. కావున ఇది హజ్రత్ అబూబకర్ రజి కాలం నాటి చివరి యుద్ధంగా చెప్పుకోవచ్చును.

హజ్రత్ అబూబకర్ రజి గారి జీవితానికి చెందిన మిగిలిన అంశాలను గూర్చి తదుపరి జుమా ప్రసంగంలో తెలియజేస్తాను. ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను.

మొదటి ప్రస్తావన ఉమర్ అబూఅర్కోబ్ గారిది. వీరు దక్షణ ఫలస్తీన్‌కు సదర్ జమాఅత్‌గా కొనసాగుచున్నారు. 15 ఆగష్టున 70సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అమర్ అబూ అర్కూబ్ గారు 2010లో ఎం.టి.ఏ అరబియ్యా ద్వారా జమాఅత్‌ను గూర్చి పరిచయమైంది. ఈ అంశంను గూర్చి వారే స్వయముగా ఇలా తెలిపారు: నేను మొదటి సారి ఎంటి.ఏ చూసినప్పుడు వారు నిస్సందేహముగా మంచివారు, పుణ్యాత్ములు అని భావించసాగాను. నేను ఒకవైపు ఇస్లామీయ ప్రపంచంలో రక్తపాతం, అల్లరులు, దొంగతనాలు, దోపిడీలను పరస్పరం విమర్శించుకోవడాన్ని చూస్తున్నాను. మరోవైపు అహ్మదియ్య జమాఅత్ శాంతి, సామరస్యతలను బోధించడం, తహాజ్జుద్ చదవడం, ఖుర్‌ఆన్ మజీద్ పారయణం చేయడం వంటి వాటి వైపు ప్రోత్సహిస్తుంది. వీటి ద్వారా నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. నేను ఇలా ఆలోచించాను. ఈ జమాఅత్ స్వచ్ఛమైన జమాఅత్ అని, దీని అనుసరించడం తప్పనిసరి అని అర్థం చేసుకున్నాను. మరల ఇలా తెలిపారు. ఇస్తిఖారహ్ చేసిన తరువాత నాకు నమ్మకం ఏర్పడింది. ఆ తరువాత నేను ఒక కలను కూడ చూశాను. దాని అర్థం కూడ ఈ జమాఅత్ నిజమైనదే అని గలదు. వారుఇలా తెలిపారు. ఆ తరువాత నుండి నా మరణం వరకు నేను ఈ జమాఅత్‌తోనే ముడిపడి ఉంటాను అని వాగ్దానం చేశారు. ప్రతి క్లిష్ట పరిస్థితులలో కూడ మృతుడు చాలా సహనంతో వ్యవహరించారు. మృతుడు ఇలా తెలిపేవారు. నేను ప్రాణాలతో ఉన్నంత కాలం నా వాగ్దానాన్ని నేను నెరవేరుస్తాను. వారి బైఅత్ చేసిన తరువాత వారి శ్రీమతి ఒక కలలో కొంత మంది అహ్మదీయులను చూశారు. వారు ఉమర్ గారిని వారి ఇంటిలోని ఒక గదిలోకి తీసుకవెళ్ళారు. వారు వారికి స్నానం చేయించారు. వారి యదను చీల్చిశుభ్రం చేశారు. ఆ తరువాత వారు నాతో ఇలా అన్నారు. చూడండి మేము వీరిని చాలా శ్రేష్టమైన స్థితిలో తిరిగి తీసుకవచ్చాము. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం ఉండేది. చాలా దుఆలు చేసేవారు. మృతుడు జమాఅత్‌తో ఎంతో స్వచ్ఛతగా వ్యవహరించే వారు. తమ ఇంటిలోని క్రింది భాగాన్ని జమాఅత్ కొరకు అంకితం చేశారు. దక్షణ ఫలస్తీన్ జమాఅత్ సభ్యులు మృతుని ఇంట్లోనే నమాజ్‌లు, జుమాలను, పండుగ నమాజ్‌లను సల్పేవారు. సమావేశాలను నిర్వహించేవారు. వారి కుమారుడు ఇలా తెలిపాడు: మృతుని వసియ్యత్ ప్రకారం ఈ క్రింది భాగం ఎల్లప్పుడు జమాఅత్‌కు అంకితమై ఉంటుంది. వారి వ్యతిరేకులు వారి అనారోగ్య స్థితిలో వారిని జమాఅత్‌ను విడిచి ప్రాయశ్చిత్తం చేసుకున్నచో ఆ అనారోగ్య స్థితి దూరమౌవుతుందని పలికేవారు . కాని మృతుడు మాత్రం వారితో ప్రచార చర్చలు జరిపేవారు. జమాఅత్‌కు వ్యతిరేకముగా ఎక్కువగా మాట్లాడే ఒక వ్యక్తితో చర్చలు జరిపి అతని నోరు మూయించారు. అతనికి ఎలాంటి సమాధానం లభించలేదు. వారి అనారోగ్య రోజులలో ఒక్కొక్కసారి పరిస్థితి తీవ్రమయ్యేది. ఫలితముగా మరుసటి రోజే వారిని ఐసియుకు తరలించేవారు. చర్చల సమయంలో మృతుని కుమారుడు ఎక్కువగా మాట్లాడే ఆ వ్యతిరేకి ముల్లాతో మా తండ్రిగారిని వదిలి పెట్టండి, వీరు అనుభవజ్ఞులు, మీరు వారిని మీ వైపు మళ్ళించుకోలేరు అని అన్నారు. మొత్తానికి వారి కుమారుడు ఇలా తెలిపాడు: మృతుడు అనారోగ్య సమయంలో నా మరణం వలన మీరు చింతించ కూడదు అని ధైర్యం చెప్పారు. ఆ తరువాత హజ్రత్ బిలాల్ రజియల్లాహ్ తాలా అన్‌హు వాక్యమును చదివి వినిపించారు. ఘదన్ అల్‌ఖల్ అహిబ్బత ముహమ్మదన్ వ సహబహు అనగా రేపు నేను నా ప్రియమైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులను కలుసుకోబోతున్నాను.

(షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియతు. సంపుటి 1, పుట 499, ఇస్లాం హంజతు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

మృతుడు అందరిప్రేమాభిమానాలను చురగొన్నవారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తేలు ఉన్నారు. అల్లాహ్ తాలా వారికి కూడ అహ్మదియ్యజమాఅత్‌లో చేరుభాగాన్ని కల్పించుగాకా!. మృతున్ని మన్నించు గాకా!, కరుణించుగాకా!.

రెండవ ప్రస్తావన షేక్ నాసిర్ అహ్మద్ గారిది. వీరు మిట్టిథర్ పార్కర్‌కు చెందిన వారు. వీరు గత కొన్ని రోజుల క్రితమే 93 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మిట్టి ప్రాంతంలో వీరే మొదటి అహ్మదీయులు. ఒక ఉత్సాహభరితులైన ప్రచారకర్త. ధార్మిక పౌరుషం గలవారు. భయంలేని అహ్మదీయులు. 5 పూటల నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పేవారు, అతిథులకు మర్యాదలు చేసేవారు, ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం ఎంతో స్పష్టముగా కనిపించేది. వారు మిట్టి మరియు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి గ్రామాలలో అనేక బైఅత్‌లను చేయించు భాగ్యాన్ని పొందారు. మిట్టిలో మొదటి మస్జిద్‌ను వారి ఇచ్చినటు వంటి భూమిలోనే నిర్మించారు. వారి కుటుంబీకులు, బంధువు మిత్రులు తీవ్రముగా వ్యతిరేకించేవారు. ప్రత్యేకించి వారి పిల్లల వివాహ సమయంలో వారి బంధువు మిత్రులు వారి కుంటుబంలో కాకుండా ఇతర ప్రాంతాల అహ్మదీయులతో వివాహం జరిపిస్తున్న సందర్భములో చాలా ఆటంకాలను ఏర్పర్చినారు. వారిని బహిష్కరించారు. వారు వారి వివాహంలో పాల్గొనలేదు. కాని అల్లాహ్ తాలా ప్రత్యేక అనుగ్రహం వలన వారు ఆ వ్యతిరేకత ఉన్నప్పటికి కూడ వారి పిల్లల వివాహంను అహ్మదీయులలోనే జరిపించారు. వారు తమ పిల్లల క్రమశిక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అందరికి ఖుర్‌ఆన్ కరీంను చదవడంను నేర్పించారు. నమాజ్ చదవడంను అలవాటు చేయించారు. తమ మహిళలకు గతంలో వారు హైందవులు అయినను వారిని వారి పూర్వ సాంప్రదాయ పద్దతులను వీడించి బుర్ఖాను ధరింపజేసేవారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ ఒకసారి వారిని ప్రశంసిస్తూ ఇలా తెలిపారు: “ఒకవేళ ప్రతి సెంటర్‌లో మనం ఒక నాసిర్‌ను తయారు చేసినచో మనం తప్పకుండా విజయాన్ని సాధించినవారము అవుతాము.” వారి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు గలరు. వారి పిల్లలందరు జీవిత సమర్పితులే. జమాఅత్‌కు సేవ చేయుచున్నారు. అల్లాహ్ తాలా మృతుని స్థాయిని అంతస్థును పెంచుగాకా!,

మూడవ ప్రస్తావన మలిక్ సుల్తాన్ అహ్మద్ గారిది. వీరు పూర్వ వఖ్ఫేజదీద్ ముఅల్లిమ్ గారు. వీరు కూడ కొన్ని రోజులు క్రితం 84 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. 1938లో పకాన్సావా గ్రామం, జంగ్ జిల్లాలో జన్మించారు. జన్మత: అహ్మదీయులు. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తండ్రిగారైన గౌ॥ సజాద సాహెబ్ గారి ద్వారా వచ్చింది. వీరిని షహజాద అనే పేరుతో పిలుస్తారు. వీరు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో స్వయముగా ఖాదియాన్‌కు వచ్చి బైఅత్ చేశారు. వారు మిడిల్ స్కూల్ వరకు విద్యను అభ్యసించి ఆ తరువాత 1960లో వఖ్ఫే జదీద్ ఆధ్వర్యంలో సేవ చేయుటకు అభ్యర్థన చేశారు. వారి అభ్యర్థనను స్వీకరించడం

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

జరిగింది. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ వఖ్ఫే జదీద్ ఇంచార్జ్‌గా నియమితులైనప్పుడు వీరు హుజూర్ గారి శిక్షణలో ఉన్నారు. కొంత కాలం వీరు శిక్షణ పొందిన తరువాత 1960లోనే వారిని ముఅల్లిమ్‌గా నియమించారు. థర్పాకర్ ప్రాంతానికి పంపించారు. అక్కడ వారు చాలా గొప్పగా సేవలందించారు.ఆ తరువాత పాకిస్తాన్‌కు చెందిన ఇతర ప్రాంతాలలో కూడ నియమితులైనారు. 38 సంవత్సరాలకు పైబడి వారికి సేవ చేయు భాగ్యం లభించింది. ఈ కాలంలో వారు తమ బాధ్యతలను ఎంతో ఉన్నతముగా నెరవేర్చినారు. ప్రచారం చేయాలనే ఉత్సాహం వీరికి చాలా అధికముగా ఉన్నది. ఆ కారణం చేతనే వీరిపై 1968లో హత్యయత్నం జరిగింది. నిజాయితి, కలవడి, ఆతిథ్యం, సంతోషకరమైన స్వభావం, వారి ప్రత్యేకతలు. తహాజ్జుద్ సల్పేవారు, సామూహికముగా నమాజ్‌లను సల్పేవారు. మరణించు వరకు ఖిలాఫత్ వ్యవస్థతో విధేయుడిగా ఉన్నారు. వారి పిల్లలకు కూడ విధేయతను అలవర్చినారు. వారి జ్ఞాపకార్థం వారి భార్యతో పాటు 3 కుమారులు, 2 కుమార్తెలు ఉన్నారు. అల్లాహ్ తాలా మృతున్ని మన్నించుగాకా!, వారి స్థాయిని అంతస్థును పెంచుగాకా!.

తదుపరి ప్రస్తావన మహ్‌బూబ్ అహ్మద్ రాజీకి గారిది. వీరు సఅదల్లాహ్ పూర్ , జిల్లా మండి బహావుద్దీన్ వాస్తవ్యులు. వీరు కూడ కొన్ని రోజుల క్రితం 86 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తే ఉన్నారు. ఒక కుమారుడు జర్మనిలో ఉన్నాడు. మరొక కుమారుడు లాహోర్‌లో ఉన్నాడు. మృతుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ గులాం అలీ రాజీకి రజి గారి కుమారుడు. హజ్రత్ మౌల్వీ గులాం రసూలు రాజీకి రజి గారి సోదరుడి కుమారుడు. హజ్రత్ మౌల్వీ ఘౌస్ ముహమ్మద్ రజి గారి కుమార్తే కుమారుడు.

వారి కుమారుడు మబ్రూర్ గారు ఇలా తెలిపారు: వారికి 37 సంవత్సరాల పాటు సఅదుల్లాహ్ పూర్ జమాఅత్ సదర్‌గా సేవలంధించు భాగ్యం లభించింది. చాలా దుఆ చేయువారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నిజమైన అభిమాని. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమ గలవారు. ధైర్యవంతులు, వీరులు. సేవాదృక్పథం గలవారు. మూడు సార్లు వారికి దైవ మార్గపు ఖైదిగా ఉండే భాగ్యం లభించింది. 5 పూటల నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పేవారు. ఎక్కువ సమయం తహాజ్జుద్ సల్పేవారు. అసంఖ్యా సందర్భాలలో అల్లాహ్ తాలా వారి దుఆలను స్వీకరించాడు. దైవ స్వప్నాలను చూసేవారు. ఖైది సమయంలో కూడ వారు ఎన్నో కలలను చూశారు. ఫలాన రోజున విడుదల జరుగును. ఫలాన రోజున ఇది జరుగును, ఫలాన రోజున ఈ విధముగా జరుగును. రోజులో అధికముగా దురూద్ షరీఫ్‌ను పఠిస్తూ దుఆలను చేసేవారు. ఒక వ్యక్తి వారిని గూర్చి ఈవిధముగా వ్రాసారు: ఒక రోజు ఫజర్ నమాజ్ కొరకు వారు రాగా నేను వారి చేతిని పట్టుకొని చూశాను. చాలా జ్వరం ఉన్నది. అయినా కూడ వారు మస్జిద్‌కు సామూహికముగా వచ్చారు. ఎంటిఏ తో చాలా అనుబంధం ఉండేది. ఖిలాఫత్ పట్ల వారికి ఎంతగా అభిమానం ఉండేదనగా, గట్టిగా మాట్లాడుతేగాని అర్థం కాని పరిస్థితి, సరిగా అర్థం చేసుకునేవారు కాదు. అయినా కూడ క్రమం తప్పకుండా జుమా ప్రసంగాలను టీవి ముందు కూర్చొని శ్రద్ధగా వినేవారు. వారి మరణ వార్త విని చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అహ్మదీయేతరులు ఎక్కువ సంఖ్యలో వచ్చి విచారంను వ్యక్త పరిచారు. అంతక ముందు కూడ వచ్చేవారు. వారితో దుఆలు చేయించుకునేవారు. వారిపై నమ్మకం కూడ ఉండేది. ఒకవేళ వీరు అహ్మదీయులు కాకపోయినచో వందలాది, వేలాది మంది వీరికి శిష్యులుగా మారేవారు అని అనేవారు. వారి దుఆలు ఆమోదం పొందిన ఎన్నో ఘటనలను అహ్మదీయేతరులు కూడ వినిపించసాగారు. ఇతరులు కూడ వినిపించారు.

అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా, వారిని కరుణించుగాకా!, వారి స్థాయిని అంతస్తును పెంచుగాకా!, వారి సంతానాన్ని సన్మార్గంలో నడిపించు గాకా!

ఇన్షా అల్లాహ్ నమాజ్‌ల తరువాత వీరి జనాజ నమాజ్‌లను చదివిస్తాను.

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

(1వ పేజి తరువాత)

కొందరి ఇమామ్‌ల అభిమతం ఏమిటనగా, పైన పేర్కొన్న వాటిని మినహాయించి మిగిలిన వన్నింటిని తినవచ్చునని అంటారు. కాని నా దృష్టిలో మాత్రం పైన పేర్కొనబడిన వాటితో పాటు మరికొన్నింటిని తినకూడదు. అలా అని వాటిని మనం ధర్మశ్రాస్తం ప్రకారముగా నిషేదితమైనవిగా చెప్పుకోలేము. ఈ క్రమంలోనే ఇబ్నే మాజాలో సల్మాన్ రజియల్లాహ్ అన్‌హుఈ విధముగా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్ హలాల్ మా అహల్లల్లాహు ఫి కితాబిహి వల్ హరాము మ హర్రమ ల్లాహు ఫీ కితాబిహి (ఇబ్నే కసీర్, సంపుటి 1, బఖ్రాహ్ అధ్యాయపు సూక్తి ఆధారం)

ఈ హదీస్ ద్వారా నేను ఈ భావాన్ని సేకరిస్తున్నాను. అనగా అల్లాహ్ తాలా వేటినైతే ధర్మబద్ధమని తెల్పినాడో వాటినే మనం ధర్మబద్ధముగా భావించవలెను. వేటినైతే నిషేదించాడో వాటినే నిషేదితముగా భావించవలెను. ప్రస్తావించబడకుండా ఉన్న మిగిలినవి ధర్మబద్ధము, నిషేదితముల ఆదేశాల పరిదిలోకే చేరును. అంతేగాని వాక్య బంధనంను అనుసరించి కాదు. మాయిదా అధ్యాయంలో కూడ ఈ నిదర్శనంను గూర్చియే సంకేతం గలదు. అక్కడ ఇలా పేర్కొనడం జరిగింది. ఉహిల్లత్ లకుం బహీమతుల్ అన్‌ఆమి ఇల్లా మా యుత్‌లా అలైకుం అనగా పైన పేర్కొనబడిన నిషేదితాలు కాకుండా మిగిలిన జంతువులలో పెంపుడు జంతువులను కూడ మీ కోసం ధర్మబద్ధము చేశాము.

జంతువులలో కూడ ఎన్నో రకాలు గలవు. ఒంటెలు, మేక, గొర్రె, ఆవు ఇవన్నియు ధర్మబద్ధమైనవి. ఆ తరువాత ఇలా తెల్పబడింది. హుర్రిమత్ అలైకుముల్ మైతతు వద్దము వ లహ్ముల్ ఖిన్‌జీరి వమా ఉహిల్ల లి ఘైరిల్లాహి బిహి. అనగా ఆయా ధర్మబద్ధమైన జంతువులకు భిన్నముగా కొన్ని నిషేదిత జంతువులు కూడ గలవు. మొదటి ధర్మబద్ధమైన జంతువైనను అది మరణించినచో తినకూడదు. రెండవది ధర్మబద్ధమైన జంతువైనను దాని రక్తాన్ని త్రాగకూడదు. మూడవది పంది మాంసం. నాలుగవది: ధర్మబద్ధమై జంతువైనను దానిని కోసినప్పుడు అల్లాహ్ పేరు గాకుండా ఇతరుల పేరుతో కోసిన వాటి మాంసంను తినకూడదు. ఆ తరువాత మరణించిన, రక్తము అనే పదాలను ఇంకా వివరించడం జరిగింది. రక్తం పూర్తిగా బయటికి వెళ్ళని మాంసం మరియు అనారోగ్యమైన జంతువు మాంసంలు కూడ నిషేదితమైనవే. ఇవి క్రొత్త నిషేదితాలు కావు. చచ్చిన మరియు రక్తపు మాంసం యొక్క విశ్లేషణలు మాత్రమే. వీటినన్నింటిని ప్రస్తావించిన తరువాత మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. యస్ అలూనక మాజా ఉహిల్ల లహుం అనగా తమ కోసం ఏ ఏ జంతువులు ధర్మబద్ధం అయినవి? అని ముసల్మానులు ప్రశ్నిస్తుంటారు. ఇప్పుడు ఒకవేళ ఇన్నమా హర్రమ అలైకుం యొక్క అర్థం పైన పేర్కొనబడినవి కాకుండా మిగిలినవిన్నయు ధర్మబద్ధం అయినచో పవిత్ర ఖుర్‌ఆన్ ఆ నాలుగింటి పేర్లను ఈ ప్రశ్న కంటే ముందే చెప్పిన తరువాత మరల ఈ ప్రశ్నను ఎందుకు అడిగింది?.

ధర్మబద్ధము మరియు నిషేదిత జాబితాను ప్రస్తావించిన తరువాత కూడ ఈ ప్రశ్నను లేవనెత్తి మరల దానికి సమాధానంను ఇవ్వడం తెల్పునదేమనగా పైన పేర్కొనబడిన ధర్మబద్ధమైన వాటిలో కొన్ని వర్గాలు మిగిలి ఉన్నాయి. వాటిని గూర్చి అనుచరులు ప్రశ్నించారు. అల్లాహ్ తాలా వారి ప్రశ్నకు ఇప్పుడే నేను చెప్పాను కదా! మరల ఎందుకు ప్రశ్నిస్తున్నారు? అని సమాధానం ఇవ్వకుండా ప్రశ్నయొక్క ఆవశ్యకతను తెలుసుకోని దానికి సమాధానం కూడ ఇచ్చాడు. ఆ సమాధానమేమనగా, ఖుల్ ఉహిల్ల లకుముత్తయ్యిబాతు అనగా మిగిలిన వాటిలో పవిత్రమైనవి ధర్మబద్ధమే. పవిత్రం కానివి ధర్మబద్ధమైనవి కావు. దీని ద్వారా కూడ తెలియునదేమనగా, ధర్మబద్ధమైన ప్రతీది పవిత్రమైనది కాదు. పవిత్రమైన వాటిని భుజించడమే ఉత్తమం. మిగిలిన వాటిని భుజించకపోవడమే ధర్మబద్ధం. అలా అని వాటిని నిషేదితములలో చేర్చలేము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇలాంటి ఆంశాన్నే తెల్పినారు. ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. **ఇన్నల్ హలాల బయ్యినున్ వల్ హరామ బయ్యినున్ వ బయినహుమా ముష్తబిహాతున్ లా యాఅలముహా కసీరున్ మినన్నాసి (బుఖారి, సంపుటి 2, కితాబుల్ బుయూఉ, బాబుల్ హలాల్ బయ్యినున్ వల్ హరాము బయ్యినున్)**

అనగా హలాల్ (ధర్మబద్ధమైనవి) కూడ స్పష్టముగా తెల్పబడినవి. హరామ్ (నిషేదితాలు) కూడ స్పష్టముగా తెల్పబడినవి. వాటి మధ్యలో ఉన్నవి సంశయమైనవి. వాటిని గూర్చి అనేకులకు తెలియదు. కావున వాటిని గూర్చి ఒక ఖచ్చితమైన నిర్ధారణ, ఔషదపరమైన జాగ్రత, అనుభవం వంటి వాటిని ఆధారం చేసుకొని తీర్మాణించుకోవచ్చును.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట 260, ప్రచురణ ఖాదియాన్ 2010)**

**అహ్‌దీస్ బోధనలు**

**“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఏప్రిల్ 15, 2016 నాటి జుమా ప్రసంగం.

పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల నమాజ్‌లు చదువవెనని సూచించడమైనది, ఒకచోట నమాజ్‌ల రక్షణ గూర్చి ఆజ్ఞ ఉన్నచో, మరో చోట క్రమం తప్పకుండ సల్పవలెననే ఆజ్ఞా గలదు. మరోకచోట నిర్ణయిత సమయంలో చదువవలెననే ఆజ్ఞా గలదు. మరియు ఒక విశ్వాసి ఆచరించుటకు ప్రతి నమాజ్‌ల సమయాలను తెలుపడమైనది. వాటి ప్రకారమే నమాజ్‌లు సల్పుటకు తప్పకుండ ప్రయత్నించాలి. మొత్తమునకు నమాజ్‌లు సల్పుట వాటి ప్రాముఖ్యతను గూర్చి అల్లాహ్ తాలా ఒక విశ్వాసికి పదే పదే శ్రద్ధ చూపించడం జరిగినది. అన్నింటిని మించి మానవ జన్మోద్దేశము కూడ ఆరాధనయే నని తెలుపుతు అల్లాహ్ తాలా ఇలా సెలవిచ్చాడు, "వమా ఖలఖ్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లియాబుదూన్" అనగా మానవులను, జిన్నాతులను కేవలం నా ఆరధన కొరకే సృష్టించాను (అజ్జారియాత్:57) , కాని మానవుడు ఈ లక్ష్యాన్ని గుర్తించక దీనిని నుండి దూరంగా ఉన్నాడు.

ఒకచోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించిరి:

" మీరు అల్లాహ్ తాలాను ఆరాధించుటయే మీ జన్మోద్దేశము అని అల్లాహ్ తాలా తెల్పినాడు, కాని ఏవరైతే ఈ నైతిక, స్వాభావిక లక్ష్యాన్ని వీడి జంతువుల వలే తిని త్రాగడం, నిద్రించడమునే తన జీవిత లక్ష్యము అని భావించెదరో వారు అల్లాహ్ తాలా అనుగ్రహం నుండి దూరం అవుతారు. అలాంటి వారి పట్ల అల్లాహ్ బాధ్యత లేదు".

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 182. ఎడిషన్ 1985)

కావున ఒక విశ్వాసాన్ని ప్రకటించువారు తమ సర్వ ప్రయత్నాలతో, శ్రద్ధతో ఈ లక్ష్యాన్ని పూర్తి చేయుటకు కృషి చేయాలి, తద్వారా అల్లాహ్ తాలా అనుగ్రహ వారసుడై అతని కారుణ్యాన్ని పొందాలి.

ఈ ఆరాధనల ఉద్దేశము ఎలా పూర్తి అవుతుంది?. ఇందుకై ఇస్లాం మనలను ఐదు పర్యాములు నమాజ్‌లు చేయమని ఆజ్ఞా పించుచున్నది. ఒక హదీస్ ఉల్లెఖనంలో ఇట్లు గలదు, నమాజ్ ఆరాదనల సారము. కావున మనము ఆ సారాన్ని పొందినపుడే ఆరాధన లక్ష్యాన్ని పూర్తి చేయగలము. ఈ కాలపు ఇమాంను విశ్వసించడం మన అదృష్టం. వారు ఆరాధానల సరైన పద్ధతులను, దాని అంతర్యాన్ని మరియు ఆ ఆరాధనల ఆవశ్యకతలను మనకు నేర్పినారు. వారు తమ జమాఅత్‌కు వివిధ సందర్భాలలో పదే పదే నమాజ్‌లు చేయమని సూచించారు. దాని వివరణలు, భాగాలు తెల్పినారు. తద్వారా మనము మన నమాజ్‌ల విశిష్టతలను అర్థం చేసుకొని వాటి పట్ల ఆసక్తి కనబర్చుతు, వాటిని సుందరముగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలి.

నమాజ్‌ను గూర్చిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాలను ఇప్పుడు నేను మీ ముందు ప్రవేశపెడుతాను: కొన్ని సందర్భాలలో వాతవరణ తీవ్రత లేదా రాత్రులు చిన్నవైనందున ముఖ్యంగా ఫజర్ నమాజ్‌లో అలసత్వం జరుగుతుంది. సాధారణంగా ప్రజలు జోహర్, అసర్ నమాజ్‌లు కలిపి చదువుతారు. లేదా కొన్ని సార్లు పని ఎక్కువై నందువలన నమాజ్‌లు చదువనివారిని కూడ నేను చూసాను. వాతవరణ తీవ్రత, నిద్రలేమి వలన, పనిలో నిమగ్నమవడం వలన ప్రజలు నమాజ్‌లను వదిలి వేయుదురు. మరి కొందరు తాము మూడు నమాజ్‌లు కలపి చదివినామని తెల్పుతుంటారు. ఈ దేశాలలో ప్రస్తుతం నమాజ్‌ల సమయములు వేగంగా వెనక్కి వస్తున్నాయి, కావున ఇప్పుడు ఫజర్ నమాజ్‌లో ఒకటి లేదా అర వరస తగ్గుటను గమనించవచ్చును. ఒక్కొక సారి బయటి నుండి వచ్చేవారి వలన సంఖ్య పేరుగుతుంది. కాని ఇటువైపు శ్రద్ధ చూపాలి. మస్జిద్‌కు సమీపంలో ఉన్నవారు వారి వారి మస్జిద్‌లలో లేదా నమాజ్ కేంద్రాలలో క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పుటకు వెళ్ళాలి. ముఖ్యంగా ఫజర్ నమాజ్‌కు వెళ్ళాలి. కేవలం ఇక్కడే కాదు. ప్రపంచములోని అన్ని దేశాలలో మస్జిద్‌లను జనవాసాలను చేయుటకు కృషి చేయవలెను. అధికారులు, జమాఅత్ సేవకులు మరియు జీవిత అంకితులు ఇటుగా ప్రత్యేక దృష్టి సారించినచో నమాజ్‌లలో పాల్గొనే వారి సంఖ్య చాలా వరకు పెరుగుతుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నమాజ్‌లను క్రమం తప్పకుండా విధిగా చదువమని ఒక చోట ఒక సమావేశంలో ఇలా తెల్పిరి,

"క్రమం తప్పకుండా విధిగా నమాజ్‌లు సల్పుము. కొందరు ఒకే నమాజ్ సల్పుతారు, వారి నమాజ్‌లు మినహాయించబడవని గుర్తుంచుకోవాలి. సందేశహరులకు , ప్రవక్తలకు కూడ మినహాయింపు ఇవ్వలేదు. ఒక హదీసులో ఇలా కలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక నూతన ముస్లిం వర్గీయులు వచ్చి మాకు నమాజ్‌ల నుండి మినహాయింపు కల్పించమని విన్నవించుకొనిరి, (పనుల వలన మాకు సమయం లభించదు, కావున నమాజుల నుండి మినహాయింపు కల్పించగలరు) అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏధర్మములో ఆచరణ ఉండదో అది ధర్మము కాదని సెలవిచ్చారు. అందువలన ఈ విషయాన్ని భాగా గుర్తుంచుకొని అల్లాహ్‌తాలా ఆదేశాలపై ఆచరించుము. భూమ్యాకాశాలు అతని ఆజ్ఞాతోనే స్థిరంగా ఉంటాయి ఇది కూడ అల్లాహ్ తాలా యొక్క ఒక చిహ్నము. నైతికంగా విజ్ఞాన శాస్త్రానికి ఆకర్షితులైనవారు ప్రకృతి ధర్మమే ఆచరణయోగ్యమని అంటారు, ఎందుకనగా ఆరోగ్య రక్షణ పద్ధతులను అనుసరించినచో దైవ నిష్ఠత, పవిత్రతో ఏమి లాభం చేకూరుతుంది?. (ప్రాపంచీకులు ప్రపంచ అనేక పద్ధతులను అనుసరించాలని, ఆరోగ్యము కొరకు వీటిని పాటించాలని, వాటిని పాటించనిచో అనారోగ్యమునకు గురి అవుతామని. అప్పుడు దైవ నిష్ఠత, పవిత్రత ఎలా సాధ్యమగును?. కేవలం దైవ నిష్ఠతతోనే ఏం లాభం?) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు, గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా కొన్ని సందర్భాలలో మందులు పని చేయవు. ఆరోగ్యరక్షణ ప్రణాళికలు కూడ పని చేయవు. నైపుణ్యంగల వైద్యుడు కూడ ఒక సందర్భములో పనికి రాడు. మందులు కూడ ప్రభావితం చూపవు. కాని ఒకవేళ అల్లాహ్ తాలా కోరుకున్నచో ఆ రోగము ఎలాంటి ఔషదములు లేకుండానే స్వస్థత పొందును, ఇది కూడ అల్లాహ్ తాలా యొక్క చిహ్నాలలో ఒక చిహ్నము.

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 263, ఎడిషన్ 1985)

ఆరోగ్యము ఉన్నచో అన్నిఉన్నట్లే అని ఎవరైన భావించినచో తప్పు, అల్లాహ్ తాలా అనుగ్రహమే ముఖ్యం. లేదా ఈ పనులు చేస్తే ఆరోగ్యాముగా ఉంటాము, లేదా అనారోగ్యానికి గురి అవుతాము లేదా ఫలాన మందు వేసుకుంటే జబ్బు తగ్గుతుందని భావించడం కూడ తప్పు. ఇవన్ని అల్లాహ్ తాలా ఆజ్ఞాతోనే పని చేయును. అల్లాహ్ ఆజ్ఞా లేనిచో ఇవి ఏవియు పని చేయవు. ఎవరి ఆజ్ఞాతో ఇవన్నియు పనిచేయుచున్నాయో మనము అతని ఆస్థానంలోనే మ్రోకరిల్లుచూ, అతనిని ఆరాధించుచు, అతనితోనే సంబంధము ఏర్పర్చుకోవలసిన అవసరం గలదు. నమాజ్‌లు మన జీవిత లక్ష్యన్ని పూర్తి చేయుచూనే మనలను ఆపదల కష్టాలనుండి రక్షించుతాయి. ఎలా అనగా కొన్ని పనులు చూడదాని చాలా అసాధ్యముగా కనిపించును, కాని అల్లాహ్ తాలాతో అనుబంధము ఉన్నచో మరియు అతని సన్నిదిలో మ్రోకరిల్లినచో ఆ పనులు చాలా సులభంగా పూర్తి అవుతుంటాయి. కావున ఏదైన అల్లాహ్ తాలా ఆజ్ఞాతోనే జరుగుతుంది, అందువలనే అల్లాహ్ తాలా అనుగ్రహంను ఎక్కువగా పొందుటకు కృషి చేయాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరోక చోట ఇలా తెల్పిరి:

అల్లాహ్ కోరుకొనునదే చేయును, ఇదే సత్యము. నిర్మానుష స్థలంను జనవాసాలుగా, జనవాసాలను నిర్మానుషంగా చేయును. బాబుల్ నగారాన్ని ఏమి చేసాడో గమనించగలరు. మానవుడు దేనినైతే జనవాసంగా మార్చాలని ప్రణాళికలు వేసాడో, అచట అల్లాహ్‌తాలా ఆహార కొరతతో దానిని నిర్మానుషమైనదిగా, గుడ్ల

| | |
|---|---|
| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లో ఆందోళన కూడ దూరం కాదు. "** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కోరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

గూబల స్థావరంగా మార్చినాడు. మరియు ఏ ప్రాంతాన్ని అయితే మానవుడు నిర్మానుషంగా ఉండాలని కోరుకున్నాడో ఆ ప్రాంతము నేడు ప్రపంచ ప్రజా వేదికగా రూపుద్దికొన్నది. (అదియే ఖాన కాబఅ) అల్లాహ్ తాలాను విస్మరించి ప్రాపంచిక ప్రణాళికలపైనే ఆధారపడుట తెలివితక్కువ తనంగా భావించవలెను. నవజీవానాన్ని పొందినట్లు తెలిసేలా తమ జీవితాన్ని మార్చుకొనుము. అధికంగా క్షమాపణలు కోరుకొనుము. ప్రపంచము పనులలో ఎక్కువగా నిమగ్నం అయినందున తీరిక లేని వారు అందరి కన్న ఎక్కువగా బయపడాలి. (తమకు ప్రపంచ పనులు ఎక్కువగా ఉన్నాయి. నమాజ్‌లు చేయుటకు, ఆరాధంచుటకు సమయం లేదనేవారు అందరికన్న ఎక్కువగా భయపడాలి.) ఉద్యోగులు అల్లాహ్ విధులను అధికంగా వదిలివేయుదురు, అందువలన గత్యంతరం లేనప్పుడు వారు జోహర్ , అసర్ మరియు మఘ్‌రిబ్, ఇషా నమాజ్‌లు కలిపి చదువవచ్చును. వారు(అ.స) ఇలా తెల్పిరి. "నమాజ్ చదువటకు అధికారులను అనుమతి అడిగినచో వారు అనమతిని ఇస్తారని కూడ నాకు తెలుసును". (మనషి తాను పని చేసే చోట, ఉద్యోగం చేసే చోట పై అధికారులపై మంచి అభిప్రాయం ఉన్నచో వారిని నమాజ్‌లకు అనుమతి కోరినచో వారు నమాజ్‌లు చేయుటకు అనుమతిస్తారు.) ఈ విషయంలో పై అధికారుల నుండి క్రింది అధికారుల వరకు ప్రత్యేక సూచనలు కూడ అందుచున్నాయి. (కొన్ని చోట్ల సూచనలు చేయుచున్నారు.) నమాజ్ పట్ల అనవసర సాకులు వేతుకుట ఆత్మ వంచన తప్ప మరొకటి కాదు. అల్లాహ్ తాలా హక్కుల పట్ల, దాసుల హక్కుల పట్ల దౌర్జన్యం గాని, హద్దులు గాని మీరకండి. తమ విధులను అత్యంత నిజాయితితో నెరవేర్చండి.

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 265, ఎడిషన్ 1985)

వారు అలైహిస్సలాం మనతో కేవలం నమాజ్‌లే గాకా ఇంకా ఎక్కువగా ఆశించుచున్నారు. నఫిల్ తహజ్జుద్, నమాజ్‌ల పట్ల దృష్టి సారించవలెనని ఇలా లెల్పుచున్నారు.

" ప్రపంచ కార్యాలయాలలోనే ఈ జీవితమంతయు గడినచి పోయినచో పరలోకానికి ఏం మిగులును? మనిషి అనుక్షణం, ప్రతి శ్వాస ప్రపంచ సంపాధన కొరకే వెచ్చించినచో పరలోకమునకు ఏమి ప్రోగు చేయును. తహజ్జుద సమయంలో లేచి భక్తి శ్రద్దలతో నమాజ్ చదువండి. ఉద్యోగము వలన మధ్యస్థ సమయంలోని నమాజ్‌లకు ఆటంకము ఏర్పడుతుంది. అల్లాహ్‌తాలాయే మన ఆహార ప్రధాత. నమాజ్‌లను నిర్ణయిత సమయంలోనే చదువవలెను. ఒక్కొకసారి జోహర్, అసర్, కలపి చదువచ్చును, బలహీనులు ఉంటారని అల్లాహ్ తాలాకు తెలుయును. అందుకే ఈ అవకాశమును కల్పించినాడు. ఇది మూడు నమాజ్‌లకు వర్తించదు. ఉ ద్యోగాంశాలలో, ఇతర అంశాలలో ప్రజలు సాధారణంగా శిక్షించబడుతారు, అల్లాహ్ తాలా కొరకు బాధను అనుభవించినచో ఎంతో ఉత్తమము.

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 6, ఎడిషన్ 1985)


ప్రపంచ ఉద్యోగాల్లో మరియు కార్యాలయాలలో ప్రజలు శిక్షించబడుతారు. ఇబ్బందులను భరించుతారు. అల్లాహ్ తాలా కోసం నమాజ్ కై కొన్ని సార్లు ఇబ్బందులను అనుభించినచో లాభమే కదా! అని విశ్వాసి ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఇప్పుడు రాత్రులు చిన్నవిగా ఉంటున్నాయి, చిన్న రాత్రులలో నమాజ్ ఖజా చేయుటకు లేదా వదులటకు కారణం కాకుదదు. ప్రాపంచ పనులలో మునుగుట నమాజ్‌కు అడ్డు కాకుడదు. ఈ విధముగా ఎల్లప్పుడు మనలను మనం సమీక్షించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. మనలో అనేక మంది నమాజ్‌లను ఒకవిధిగా భావించి చదువుతారేగాని, దాని వాస్తవికతను సరిగా గుర్తించలేరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమునే ఒక చోట ఇలా తెల్పినారు.

"నమాజ్ అనగా ఏమిటి? అది ఒక ప్రత్యేకమైన దు:ఆ కాని ప్రజలు దీనిని రాజుల పన్నుగా భావించుచున్నారు. పన్ను కావునే బలవంతగా చెల్లించుచున్నారు లేదా సల్పుచున్నారు. అల్లాహ్ తాలాకు ఆ అవసరం ఏమిటి? అని అవివేకులు ఆలోచించుట లేదు. " ఆ స్వయం పోషకునికి మానవ స్మరణ, ఆరాధన అవసరం ఏమిటి? ఇందులో మానవునికే లాభము గలదు. ఇలా అయనచో వారు తమ లక్ష్యయాన్ని చేరుకో గల్గుతారు. మరల ఇలా తెల్పినారు: నాకు ఈ రోజులలో ఆరాదనల, దైవభీతి, మరియు నిజాయితిలపై ప్రేమ లేకపోవుటను చూసినచో చాలా బాధ కల్గుతున్నది. ఇందుకు సాంప్రధాయ విషప్రభావమే కారణం. అందువలనే అల్లాహ్ ప్రేమ వారిలో చల్లబడుచున్నది. మరియు ఆరాధనలలో రావలసిన అనుభూతి మాదుర్యం, రావటం లేదు. అల్లాహ్ తాలా ఒక విశిష్ఠ అనుభూతని, మాదుర్యాన్ని కల్పించని వస్తువు ఏది ప్రపంచములో లేదు. " మరల ఇలా తెల్పినారు: ఒక వ్యాది గ్రస్థుడు ఏవిధముగానైతే రుచి కరమైన . శ్రేష్ఠమైన ఆహారమును ఆస్వాదించలేడో దానిని...... భావించుతాడో, అనారోగ్యము వలన కొన్నిసార్లు నోరు చెడిపోతుంది. అలాగే అల్లాహ్ ఆరాధనలలో రుచి మాదుర్యాన్ని పొందనివారు తమ ( ఆద్యాత్మిక) వ్యాదిపై జాగ్రత పడాలి. ఎందుకనగా నేను ఇంతకు ముందు తెల్పినట్లు అల్లాహ్ తాలా ప్రపంచములోని ప్రతి వస్తువులోను ఒక అనుభూతిని కల్పించినాడు. అల్లాహ్ తాలా మానవున్ని ఆరాధన కోసమే సృష్ఠించి, అందులో ఒక అభిరుచిని, అనుభూతిని ఏర్పాటు చేయక పోవుట అసాధ్యము. అల్లాహ్ తాలా మానవున్ని తన ఆరాదన కొరకే సృష్ఠించానని తెల్పుతు దానిలో మాదుర్యాన్ని ఏర్పాటు చేయలేదా? మరల ఇలా తెల్పినారు: అభిరుచి, అనుభూతి ఉన్నాయి, కాని దానిని ఆస్వాదించేవారు కావాలి, ఆ అనందాన్ని పొందేవారు కావాలి. అల్లాహ్ తాలా మరల ఇలా తెల్పినాడు: " వమా ఖలక్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లి ఆబుదూన్" వ మా న వు న్ని ఆరాధన కొరకే పుట్టించినచో ఆ ఆరాధనలలో అత్యున్నంత స్థాయిలో సంతోషం, మాదుర్యమును ఏర్పాటు చెయ్యాలి. దీనిని మనము నిత్య అనుభవాలలోను గమనించ వచ్చును. అల్లాహ్ తాలా ప్రతి పనిలోను ఆనంధాన్ని, సంతృప్తిని ఏర్పాటు చేసినాడు. మనము నిత్యం ఈ విషయాన్నే గమణించాలి. మరల ఇలా తెల్పినారు" ఉదాహారణకు మానవుని కొరకు సృష్ఠించిన ధాన్యము నిత్యం తినే త్రాగే పదార్థాలలోను ఒక మాదుర్యాన్ని పొందుచున్నామా ? లేదా?" మంచి ఆహారాన్ని వండినప్పుడు చాలా రుచిగా ఉంటుంది. ఆ రుచి కమ్మదనాన్ని ఆస్వాదించెందుకు వారి నోటిలో నాలుకా లేదా? మానవుడు అంధమైన వృక్ష, జడ పదార్థాలు మరియు జంతువులను చూసి ఆస్వాదించుట లేదా? ఆహారాన్ని అస్వాదించుతారు. ఏదైన అందమైన దానిని చూసినప్పుడు కళ్ళతో ఆ సౌంధర్యాన్ని ఆస్వాదించుతారు. మనసుకు ఆనంధాన్ని కల్గించే, వినసొంపైన శబ్దాలతో వారి చెవులు సురక్షితంగాలేవా? అల్లాహ్ తాలా చెవులను ఇచ్చినాడు. అవి మదురస్వరాలు విన్నప్పుడు మనసు పులకరించుతుంది. అలాంటప్పుడు ఆరాధనలలో ఒక అనుభూతి మాదుర్యం లేవు అనడానికి ఏదైన చిహ్నము ఉన్నదా? అల్లాహ్ తాలా సృష్ఠించిన వీటి అన్నింటిలో ఒక సంతృప్తి, సంతోషాన్ని కల్పించినప్పుడు. ఆరాధనలో అది లేకపోవుట ఎలా సాధ్యమౌతుంది. నిశ్చయంగా అల్లాహ్ తాలా ఆరాధనలోను మాదుర్యాన్ని ఏర్పాటు చేసినాడు అని అనటానికి ఇవన్ని చిహ్నాలే. " ఇలా తెల్పుతున్నాడు. మేము స్త్రీ, పురుషులను జంటగా సృష్ఠించి, పురుషునికి స్త్రి పట్ల వ్యామోహాన్ని కల్పించినాము. వారి కలయికలో ఎలాంటి బలవంతము లేదు. ఒక తృప్తిని ఏర్పాటు చేసినాడు. మనుషులను సృష్ఠించడమే అల్లాహుతాలా ఉద్దేశం. అందుకొరకే స్త్రీ పురుషుల మధ్య సంబంధాలు ఏర్పాటు చేసి, వారి ఇరువురిలో ఒక అనుభూతిని ఏర్పాటు చేసినాడు. అనేక మంది అవివేకులకు అది లైంగిక కోరిక తీర్చుకొను మార్గముగా భావించిరి ప్రపంచ ప్రీయులు దీనినే తమ లక్ష్యయమని భావిస్తారు. కావున ఆరాధన భారము, పన్ను కాదు. దీనిలోను ఒక సంతోషం, అనుభూతి కలదు. ఇది ప్రపంచ సమస్త అనుభూతుల మానవ సర్వ కోరికలన్నింటి కంటే గొప్పది, మరియు ఉన్నతమైనదని గుర్తుంచుకొనవలయును. వ్యాధిగ్రస్తుడు ఏ విధంగానైతే మంచి ఆహారం, రుచిని ఆస్వాదించలేడో అదే విధంగా అల్లాహు ఆరాధనలోని అనుభూతిని పొందలేని మానవుడు కూడా దురదృష్టవంతుడే.

( మల్ఫూజాత్ సంపుటి1, పుట 159,160)

అనగా అతడు ఒక రోగితో సమానమే. అనారోగ్యము వల్ల ఒక రోగి మంచి ఆహారాన్ని కూడా తన నోరు చేదుగా ఉన్నందు వల్ల ఇష్టపడడు. దాని రుచిని పొందలేడు. అయితే ఆ ఆహారం విషయపూరితమైనది కాదు. తన జబ్బు వల్ల



రుచిని పొందలేకపోతున్నాడు. మానవుడు నమాజ్, ఆరాధనల్లో ఒక మధురానుభూతిని పొందలేదంటే అల్లాహుతాలా వాటిలో ఆ అనుభూతిని సంతృప్తిని కలిపించలేదని అర్థం కాదు. అతడు కల్పించినాడు. కానీ మానవుని అనారోగ్యం వల్ల అనాసక్తి వల్ల ఆయా అనుభూతులను పొందలేకపోతున్నాడు.

కావున మనము భారమని వదిలించుకోవాలని భావించకుండా ఆనందం, సంతృప్తి కలిగించే విషయాలనే గుర్తించాలి. నేను ముందు తెలిపినట్లు కొందరు రాత్రి సమయం ఎక్కువగా ఉన్నప్పుడు ఫజర్ నమాజ్‌కు వస్తూ ఉంటారు. కానీ నేడు రాత్రులు చిన్నవి అవుతున్నందున ఫజర్ నమాజ్‌కు రావడం లేదు. అలాంటి వారు ఆ మాధుర్యాన్ని పొందుటకు ఆసక్తి కనబరిచినప్పుడే మిగిలిన నమాజ్‌ల పట్ల జాగ్రత్త పడుదురు.

హజ్రత్ మసీహ్ మౌహూద్(అ) నమాజులల్లో మధురానుభూతి, ఆనందపు ఆంశాన్ని వివరిస్తూ, ఇలా తెలిపిరి. అల్లాహుతాలా నమాజ్‌లో పెట్టిన మాధుర్యం, సంతోషం, ప్రజలకు తెలియనందు వల్ల వారు నమాజ్‌లల్లో అలసత్వాన్ని, అనాసక్తిని ప్రదర్శించుచున్నారు. అందుకు గల కారణం వారు దానిని అనుభవించలేరు. పట్టణాలలో గ్రామాలలో ఎక్కువగా ఈ అలసత్వం అనాసక్తి కనిపిస్తాయి. 50% మంది కూడా తమ ప్రభువు ముందు పూర్తి వినయ, విధేయతలతో తలవంచరు. ఇక్కడ ఆ మాధుర్యం వారికి ఎందుకు తెలియదన్నదే ప్రశ్న. వారు దానినెప్పుడూ ఆస్వాదించలేదు. ఒక్కోసారి మనం పనుల్లో ఉండగానే మోఅజ్జన్ అజాన్ ఇచ్చినప్పుడు వారు దానిని వినటానికి కూడా ఇష్టపడరు. వారి హృదయాలు నమాజ్‌కు వెళ్లాలా..? అని దు:ఖిస్తాయి. లేదా అజాన్ అవుతుంటే శ్రద్ధ చూపరు. అటువంటి వారిపై చాలా విచారము. ఇక్కడ కొందరి దుకాణాలు మస్జిద్ ప్రక్కనే ఉన్ననూ, వారెప్పుడూ నమాజ్‌కు వెళ్లరు. కావున నేను తెలుపునది ఏమనగా, ఏ విధంగానైతే పండ్లలో మరియు ఇతర సామాగ్రిలో ఏ అనుభూతినైతే ప్రసాదించావో, నమాజ్, ఆరాధనల్లోనూ అదే మాధుర్యాన్ని రుచి చూపించమని అత్యంత విరహం, వినమ్రతలతో అల్లాహుతాలాతో దూఆలు చేయాలి అని తెలిపినారు.( తినే పండ్లలో, ఇతర వాటిలోని రుచిని చూపించినట్లే నమాజ్ రుచిని చూపించమని వేడుకోవాలి.) ఇలా తెలిపినారు. తిన్నవి గుర్తుంటుంది. ఒక వ్యక్తి ఏదైన సౌందర్యాన్ని ఆనందంగా చూసినచో వానికి బాగా గుర్తుంటుంది. అలాగే ఏదైన కురూపి, అంద వికారాన్ని చూసినచో దాని శరీర సమేతంగా సాక్షాత్కరమవుతుంది. సౌందర్యము, అంద వికారము రెండు గుర్తుంటాయి కానీ, శ్రద్ధ, ఆసక్తి కనబర్చనిచో ఏది గుర్తుండదు. ఇలాగే నమాజ్‌లు చదవని వారి దృష్టిలో నమాజ్‌ను ఒక పన్నుగా భావిస్తారు. విశ్రాంతిని, పలు రకాల సుఖాలను వీడి, అనవసరంగా ఉదయాన్నే మేల్కొని నమాజ్ చేసుకొవాలి. వాస్తవంగా వారికి దీని పట్ల ఆసక్తి లేదు. దానిని అర్థం చేసుకోలేదు. నమాజ్‌లో గల రుచి, సంతృప్తి వారికి తెలియనప్పుడు అవి వారికి ఎలా లభిస్తాయి. ఇలా తెలిపినారు. ఒక తాగుబోతు, మధ్యపానం సేవించేవాడు మత్తు వచ్చే వరకు పెగ్గుపై పెగ్గు త్రాగుటను గమనిస్తే, వివేకులు, బుద్ధిగలవారు దీనిలో లాభాన్ని పొందవచ్చు. తాగుబోతు ఉదాహరణలోనైనా ఒక వివేక వంతుడైన మనిషి లాభాన్ని పొందవచ్చు. ఆ లాభమేమనగా...! క్రమం తప్పకుండా, విధిగా నమాజ్‌లు చదవాలి. నమాజ్‌లోని మాధుర్యాన్ని పొందే వరకు విధిగా నమాజ్‌లు చేస్తూ, అల్లాహుతాలాతో దుఆలు చేయాలి. ఏ విధంగానైతే మధ్యం సేవించువాని మదిలోగల ఆనందాన్ని పొందుటయే వారి లక్ష్యమవుతుందో, అదే విధంగా నమాజ్‌లోని మాధుర్యాన్ని దృష్టిలో ఉంచుకొని దాన్ని పొందేందుకు ఆవేదన, ఆత్రుతతో కృషి చేసినప్పుడు ఒక దుఆ జనించి, అందులోనే మాధుర్యాన్ని రుచిని చూపిస్తుంది. ఆ అనుభూతి లభిస్తుందని నేను ఖచ్చితంగా చెప్పవచ్చును. మరియు నమాజ్ వల్ల కలిగే లాభాలను దృష్టిలో ఉంచుకొని, చదవాలి. సత్కార్యములు, దుష్కార్యములను దూరం చేస్తాయి. కావున ఆ సత్కార్యముల అనుభూతులను మదిలో ఉంచుకొని సత్యవంతుల ఉపకారం చేయువాని నమాజ్ ప్రాప్తించాలని దుఆచేయాలి. అనగా సత్కార్యాలు లేదా నమాజ్ దుష్కార్యాలను దూరం చేస్తున్నదని తెలుపుట లేదా..? మరో చోట నమాజ్‌లు అశ్లీలమును దూరం చేస్తాయని తెలిపినాడు. కొందరు నమాజ్ సలుపుతున్నప్పటికీ దుష్కార్యములు చేయుటను మనము గమనిస్తూనే ఉంటాము. అనగా బహాటంగా నమాజ్ చదువుతున్నప్పటికీ దుష్కార్యములు కూడా చేస్తుంటారు. అందుకు కారణమేమనగా నమాజ్‌ను వారు పూర్తి శ్రద్ధతో చదవడం లేదు. నిజాయితీగా మనస్ఫూర్తిగా నిష్టతో నమాజ్‌లు చదవకుండా కేవలం సాంప్రదాయంగా అలవాటు ప్రకారం వంగిలేస్తున్నారే తప్ప.. మనసును లగ్నం చేయడం లేదు. అల్లాహుతాలా వీటిని సత్కార్యములుగా పేర్కొనలేదు. వారి ఆత్మ మరణించినది. అయినప్పటికీ ఇక్కడ అహ్‌సానల్ అను పదము వాడబడినదే తప్ప స్వలాత్ అని కాదు. అందుకు కారణమేమనగా...! నమాజ్ ప్రత్యేకత, విశిష్టత, గొప్పదనాన్ని వివరించడమే లక్ష్యము. నిజాయితీతో చేయు నమాజ్‌యే దుష్కార్యములను దూరం చేయును. అట్టి నమాజ్‌లు ఖచ్చితంగా దుష్కార్యములను దూరం చేస్తాయి. ఇదే నమాజ్ సారం మరియు ఆత్మ దుఆయే. అది తనలో మధురానుభూతిని కలిగి ఉంటుంది.

( మల్ఫూజాత్ సంపుటి1, పుట 162)

నమాజ్ వివిధ స్థితుల తత్వము, వాటి వల్ల మనకు కలగాల్సిన ప్రభావాన్ని గూర్చి వివరిస్తూ ఒక చోట ఇలా తెలిపినారు. నమాజ్‌లో ప్రవర్తన మరియు వాక్కు రెండు ఏకం కావలయును. అనగా తమలో నమాజ్ స్థితి స్థాయిని మరియు భావాన్ని కల్పించుకోవాలి. మానవుడు అల్లాహుతాలా ముందు నిలబడి మాట్లాడుతున్నానని స్పృహను కలిగి వుండాలి. కొన్ని సందర్భాలలో స్వరూపం ప్రతి బింబిస్తుంది. కొన్ని సందర్భాలలో ఆ పరిస్థితి కనిపిస్తుంది. దానినే ప్రతిరూపం అంటారు. చూసే వారికి వీరు దీనిని కోరుకుంటున్నారని తెలిసే విధంగా మన రూపాన్ని పెడతారు. అలాగే నమాజ్‌లోను అల్లాహు ఆజ్ఞాయే ప్రతిబింబించాలి. అల్లాహుతాలా నమాజ్‌లోని వివిధ స్థితుల ద్వారా మానవుల్లో ఒక స్వరూపాన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షిస్తున్నాడు. నమాజ్‌లో నోటి ద్వారా ఏ విధంగానైతే పటిస్తామో దానినే మన అవయవాల కదలికల ద్వారా చూపబడుతుంది. నమాజ్‌లో మనం చదివే దానితో పాటు మన ప్రవర్తనలోను వ్యక్తం కావాలి. మానవుడు నిలుచోని, కీర్తించుచు, స్మరించుటను ఖాయామ్ అంటారు. తస్‌బిహ్, తహ్‌మీద్‌కు కీర్తించబడుటకు, స్మరించుటకు తగిన స్థితియే ఖాయామ్ అని ప్రతి వ్యక్తికి తెలుసు. అప్పుడు ప్రతి మనిషి అల్లాహుతాలా ఎదుట తస్‌బిహ్, తహ్‌మీద్ మరియు హమ్‌ద్ సనా నిలుచునే చేస్తాడు. చక్రవర్తుల ముందు కూడా నిలబడే కీర్తించడం జరుగుతుంది. అందుకే భౌతికంగా ఇచ్చట ఖాయామ్‌ను ఏర్పాటు చేయడం జరిగినది. మరియు నోటి ద్వారా కీర్తి ఆలాపనలను ఏర్పరిచినాడు. అనగా అల్లాహుతాలా ముందు ఆధ్యాత్మికంగా నిలబడి సూరహ్ ఫాతిహా పఠిస్తూ, హమ్‌ద్ సనా చేస్తున్నాడు. ఆ ఆధ్యాత్మిక ఖాయామ్ ప్రభావం మానవుని హృదయంలోనూ కనిపించాలి. ఒక విషయంపై స్థిరంగా ఉంటూ ప్రశంసిస్తాడు. నిజాయితీగా ప్రశంసించే వారు ఒక నిశ్చిత అభిప్రాయంతో ఉంటారు. అనర్హ ప్రశంసలు ఉండవు. ఒక మనిషి ఎవరినైనా నిజాయితీగా ప్రశంసించినచో వారిని అంగీకరించిన తరువాతే ప్రశంసించును. అల్‌హమ్‌ద్ లిల్లాహ్ అనే వారు సర్వ సంకీర్తనలు అల్లాహుతాలాకే చెందుతాయని మనస్ఫూర్తిగా స్వీకరించినప్పుడే అల్‌హమ్‌ద్ లిల్లాహ్ అంటారు. అల్లాహుతాలాయే సర్వ ప్రశంసలకు అర్హుడు. దీనిని మనస్ఫూర్తిగా నమ్మినప్పుడే ఆధ్మాత్మిక ఖాయామ్. అల్లాహుతాలాయే సర్వ ప్రశంసలకు అర్హుడని సర్వ సంకీర్తనలు ఆయనకే చెందుతాయని, ఆయన ఘనతనే కీర్తించాలి. ఆయన తప్ప మరెవరూ ప్రశంసలకు అర్హులు కారని మనస్ఫూర్తిగా గుర్తించినప్పుడు చేతులు కట్టుకొని నిలబడడం కాకుండా మనసు కూడా లగ్నమైనందు వల్ల అది ఒక అధ్మాత్మిక ఖాయామ్ అవుతుంది. ఎందుకనగా మనసు లగ్నం చేసినందుకే నిలిచినట్లు భావిస్తారు. ఆధ్మాత్మిక ఖాయామ్ లభించుటకు స్థితి ప్రకారం నిలిచున్నాడు. అతడు తన మనస్ఫూర్తిగా నిలిచినట్లు భావించబడును. రుకూల్‌లో "సుబ్‌హాన రబ్బియల్ అజీమ్" ప్రవిత్రుడైన నా ప్రభువు గొప్పవాడు అంటాడు. ఎవరి ఘనతనైతే అంగీకరించిన తరువాత ఆ ఘనత వారి ముందు వినయంతో వంగునట్లు చేయునో ఆ ఘనత రుకూను కోరుకుంటుంది. అందు చేత సుబ్‌హాన రబ్బియల్ అజీమ్ అని పలుకుతూ వంగుతాడు. నోటితో అల్లాహుతాలా ఘనతను అంగీకరించి, ఆయన పవిత్రతను కొనియాడుతు మానవుడు వెంటనే రుకూలోకి వెళ్లి లేవడం జరుగుతుంది. ఇలా మాటతో పాటు చేసి చూపుతాడు. అనగా ఆ మాట నోటి నుండి వెలవడగానే వంగే స్థితి కాబట్టి వంగబడును.

సుబ్‌హాన రబ్బీయల్ ఆలా ఘనత గల నా ప్రభువు పవిత్రుడు. సుబ్‌హాన ఘనతకు ఆచరణ రూపము. అది సుబ్‌హానను కోరుతుంది. అల్లాహుతాలా పవిత్రతను, ఘనతను కొనియాడుటకు ఔనత్యాన్ని పొగుడుటకు ఇది అల్లాహుతాలా ముందు సజ్‌దాహ్, సాష్టాంగము చేయుటను కోరుతుంది. అందుకే అల్లాహుతాలా సజ్‌దాహ్‌ను ఏర్పాటు చేసినాడు. మానవుడు తన భౌతిక స్థితి ప్రకారం సజ్‌దాహ్ చేసినాడు. అనగా అల్లాహుతాలా ఘనత పవిత్రత మరియు వైభవాన్ని మనస్ఫూర్తిగా అంగీకరించనట్లే తన తలను భూమిపై పెట్టును. తన మాటలతోపాటు మూడు భౌతిక చర్యలను అనుసరించుతాడు. అన్ని రకాల ఖాయామ్‌లు చేసినాడు. శారీరక భాగమైన నాలుక కూడ కీర్తించుటలో భాగస్వామి అయినది. అలాగే మూడో అవయవము కూడా కలదు. అది చేరనిచో నమాజ్ పూర్తి కాదు. అది మనసు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL / 2016 / 68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 20 OCT 2022 Issue No. 42.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

అందుకే మనసును లగ్నం చేయుట అనువార్యము. అల్లాహుతాలా గమనించును. నిలుచొని ప్రశంసించుచున్నప్పుడు కేవలం శరీరమే కాక, ఆత్మ కూడా నిల్చొని ప్రశంసించుచున్నది. అనగా అల్లాహ్‌కు ఆత్మస్థితి తెలుసును. శరీరముతోపాటు ఆత్మకూడా నిలుచొని ప్రశంసించుచున్నదని, కీర్తించుచున్నదని లేదా సజ్‌దహ్ చేస్తున్నదని అతడు గమనించును. మరియు సుబ్‌హానరబ్బియల్ అజీమ్ అందురు. అల్లాహుతాలా ఘనతను అంగీకరించుటయే గాక వంగినాడు. అతనితోపాటు ఆత్మకూడా వంగినదని అతడు గమనించును. మూడోసారి అల్లాహ్ ఎదుట సాష్టాంగం చేస్తున్నడని గమనించును. ఆయన ఘనత, కీర్తిని గుర్తించినందువల్లనే ఆత్మ కూడా వెంటనే అల్లాహ్ ఆస్థానంలో పడిపోవును. అనగా శరీరముతోపాటు ఆత్మకూడా సాష్టాంగంలోకి వెళ్లును. ఈ పరిస్థితి వచ్చేంత వరకు సంతృప్తి చెందకుము. ఎందుకనగా యుకీమూనస్సలాతకు ఇదే సరియైన అర్థము. ఈ స్థితి ఎలా కలుగుతుంది. అనగా అందుకు సమాధానం ఏమనగా..! నమాజ్‌ను క్రమం తప్పకుండా చదువుము. ఆటంకాలు, సందేహాలపై ఆందోళన చెందకుము. నమాజ్‌లో ఆటంకాలు, సందేహాలు కలుగుతాయి. వాటి పట్ల ఆందోళన చెందరాదు. విధిగా నమాజ్ చేయండి. ప్రారంభంలో సందేహాలతోనూ, సంశయాలతోను కచ్చితంగా సంఘర్షణ జరుగుతుంది. మానవునికి ప్రారంభంలో సందేహాలు, సంశయాలు ఆటంకాలతో ఘర్షణ జరుగుతుంది. షైతాన్ దాడులు చేస్తుంది. షైతాన్‌తోను ఈ సంఘర్షణ కొనసాగుతుంది. దీనికి విరుగుడు ఏమనగా సాధ్యమైనంత సహనం, స్థిరత్వంతో అల్లాహ్‌తాలాతో దుఆలు చేస్తే, తుదకు నేను తెలిపిన స్థితి కూడా తప్పక కలుగుతుంది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 433,435)

కానీ ఇందుకు నిరంతరం శ్రమించాలి. ఇది మానవునిలో కలిగినచో అల్లాహుతాలా తన దాసునుని వద్దకు పరిగెత్తుకు వస్తాడు. అల్లాహుతాలా అనుగ్రహము అతనికి లభిస్తుంది. కానీ చాలా మంది ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోక తొందరపడి అల్లాహుతాలాను వదిలివేస్తారు. లేదా అతని విశిష్టతను అవసరాన్ని సరిగ్గా గుర్తించక ప్రాపాంచికుల వైపు పరిగెడుతారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (ర) ఇలా తెలిపిరి. ఇదే అసలైన నమాజ్. ఇది దుఆలతోనే లభిస్తుందని గుర్తుంచుకోవాలి. అల్లాహుతాలాను వీడి ఇతరులను ఆర్జించుట విశ్వాస స్థాయికి పూర్తి విరుద్ధము. ఎందుకనగా ఈ స్థాయి కేవలం అల్లాహ్‌కే చెందుతుంది. సాధారణంగా సహాయ సహకారాలను అటుంచినచో, దేనినైతే కేవలం అల్లాహుతాలాను ఆర్జించాలో వాటిలో అల్లాహుతాలాను వదిలి ఇతరులపై ఆధారపడుట, ఆశపడుట చాలా తప్పుడు విధానము. మానవుడు కేవలం అల్లాహ్‌తాలా వానిగా మారి, ఆర్జించనంత వరకు, వేడుకొననంత వరకు వారు నిజమైన ముసల్మాన్, సత్యవిశ్వాసి, సత్య ధార్మికుడు అనే అందుకు అర్హుడు కాదని గుర్తుంచుకోగలరు. మానవుని అంతరంగికం, బహిర్గతము సమస్త శక్తులన్ని అల్లాహుతాలా ఆస్థానంలోనే పడియున్నాయి. ఇదే ఇస్లాం వాస్తవికత. ఏ విధంగానైతే ఒక పెద్ద ఇంజను పెట్టెలన్నింటిని నడిపిస్తుందో, అదే విధంగా మానవుడు తన ప్రతి చర్య సుఖాన్ని అనంత శక్తివంతమైన ఇంజను కిందికి తీసుకురానిదే వారు అల్లాహుతాలా దైవత్వాన్ని ఎలా అంగీకరిస్తారు. మరియు వారు "ఇన్ని వజహాతు వజిహియ లిల్లజీ ఫతరీ స్సమావాతి వల్ అర్జా" అన్నప్పుడే నిజమైన విశ్వాసిగా పరిగణింప బడుతాడు. ఎలాగైతే నోటితో పలుకుతున్నాడో అలాగే అల్లాహ్ వైపు ముఖం తిప్పుకున్నచో నిస్సందేహంగా వారు ముస్లిములు విశ్వాసి, ఆరాధకుడు అవుతాడు. కానీ ఎవరైతే అల్లాహుతాలాను వదిలి ఇతరులను ఆర్జిస్తూనే ఇటుకూడా వంగుతాడో (అనగా ఒకవైపు అల్లాను ఆరాధిస్తూ, మరోవైపు ఇతరులను కూడా ఆరాధించినట్లుగా అర్థము. అల్లాహ్‌కు సాటిని కల్పించుచున్నాడు. ) అలాంటివారు చాలా దురదృష్టవంతులని గుర్తుంచుకోవాలి. అలాంటివారు కపటంతో భౌతికంగా నిలువలేని రోజు రాబోవుతున్నది. (అనగా అల్లాహుతాలా అతనికి దూరమవుతాడు. ఆరోజు కపటంతో అల్లాహ్ వద్దకు రాలేడు.) నమాజ్‌ను వదులుటకు సోమరితనాన్ని ప్రదర్శించుటకు మరొక కారణం ఏమనగా, అల్లాహుతాలాను వదిలి ఇతరుల ముందు మోకరిల్లుచున్నచో, ఆత్మ, హృదయ శక్తులు ఏ విధంగానైతే ఒక చెట్టు కొమ్మల వలే ఒక వైపు బయటకు వచ్చి అటువైపే పెరిగి పెద్దవై, అటే నిలుస్తాయి. అలాగే అల్లాహుతాలా నుండి వ్యతిరేకత మనసులో వైరుధ్యం ఏర్పడి అతన్ని రాయిగా మార్చివేస్తుంది. చెట్ల కొమ్మలను ఒక వైపు కట్టినచో, అది అటువైపే పెరుగును. అదే విధంగా మానవుడు స్థితులను మానవుడు సైతం ఒకవైపు మోకరిల్లినచో, దాసుని వైపే వెళ్లిపోతాడు. ఇలా హృదయంలో అల్లాహ్‌పట్ల వ్యతిరేకత కలుగుతుంది. ఒకవైపు వంగిన కొమ్మలు ఏ విధంగానైతే మరోవైపు వంగవో అదే విధముగా మనసు మరియు శరీరము రోజు రోజుకు అల్లాహుతాలా నుంచి దూరమవుతాయి. అందుచేత మానవుడు అల్లాహుతాలాను వదిలి ఇతరులను ఆర్జించుట చాలా అపాయకరమైన మరియు మనసును కుదిపివేసే విషయం. అందుచేత తరతరాలు అలవాటుగా మారుటకై నమాజును విధిగా చేయుట అనివార్యము. అల్లాహ్‌పై దృష్టి సారించనిచో సర్వలాభాలు పొందే ఆ పరిస్థితి మానవునిలో ఏర్పడి నెమ్మది నెమ్మదిగా ఒక ప్రకాశానికి మాధుర్యానికి వారసుడు అవుతాడు. ముందు కృషి చేసి, నమాజ్ చదవాలి. నెమ్మది నెమ్మదిగా అలవరుచుకొని కేవలం అల్లాహుతాలా ముందు మోకరిల్లినచో అల్లాహుతాలా అనుగ్రహ వారసుడవుతాడు. నేను మరోసారి ఈ విషయాన్ని హెచ్చరిస్తున్నాను. అల్లాహును వదిలి ఇతరుల వైపు మళ్లుటలో గల చెడులను వివరించుటకు నాకు పదాలు లభించకపోవుట విచారకరము. ఇతరుల దగ్గరకు వెళ్లి కోరికలు కోరుట అల్లాహ్‌తాలా ఉద్రేకాన్ని రెచ్చగొడుతుంది. ఇది ప్రజల నమాజ్ అవుతుంది. కావున ఆయన వీరితో తప్పుకొని వారిని దూరం చేస్తాడు. ఈ విషయాన్ని ఒక ఉదహరణతో వివరిస్తాను. ప్రపంచ ఉదాహరణ ద్వారా ఆ విషయాన్ని మీకు అర్థం అయ్యే విధంగా వివరిస్తాను. ఒక స్వాభిమానం గల భర్త తన భార్య ఇతరులతో అక్రమ సంబంధాన్ని పెట్టుకొనుటను భరించలేడు. అలాంటి పరిస్థితుల్లో ఆమెకు మరణ దండన విధించాలని భావిస్తాడు. కావున ఆరాధన దుఆ అల్లాహుతాలాకే చెందుతాయి. అల్లాహుతాలా ఇతరులను ఆరాధించుట దైవంగా భావించి, కోరికలు కోరుట ఇష్టపడడు. కావున గుర్తుంచుకోండి. ఇతరులను ఆరాధించుట అల్లాహ్ నుండి దూరమగుటయే, నమాజ్ లేదా ఏకేశ్వరోపాసం ఏదైన ఏకేశ్వరోపాసనమునకు ఆచరణ రూపమే నమాజ్. అందులో నిష్టా, విలీనం, మనస్సు మరియు నిజ విశ్వాస హృదయం లేకపోతే శుభరహితంగాను, నిరుపయోగంగా మారుతుంది. కొందరు మేము చాలా రోదించాము. అధికంగా నమాజ్ చేశాము. అయినా కూడా మేము ఎలాంటి ప్రయోజనాన్ని పొందలేకపోయామని వాపోవుదురు. ఇలాంటి వారి మాటలను ఖండించుతూ హజ్రత్ మసీహ్‌మౌవుద్ అలైహిసలామ్ ఇలా తెలిపిరి. అల్లాహుతాలా ఆస్థానంలో రోదించడం వల్ల వేడుకోవడం వల్ల ఏ ప్రయోజనం చేకూరదని కొందరు అంటుంటారు. వారి మాటలు సరియైనవి కావు. మరియు అసత్యమైనవి. ఇలాంటి వారే దేవుని దైవత్వంపై అతని సుగుణాలపై అతని శక్తి సామర్థ్యాలపై విశ్వాసాన్ని కలిగియుండరు. ఒక వేళ వారిలో స్వచ్ఛమైన విశ్వాసం ఉన్నచో వారు ఇలా మాట్లాడుటకు వారికి ధైర్యం వచ్చేది కాదు. ఎప్పుడైనా ఎవరైనా అల్లాహ్ సన్నిధిలో చేరుకొని స్వచ్ఛమైన క్షమాపణలతో అతని ముందు ప్రధేయపడినచో అల్లాహ్ అతనిపై ఎల్లప్పుడు తన అనుగ్రహమును చూపించును. ఎవరో ఒకరు సత్యాన్ని పలికారు. (ప్రేమించేవారని పలకరించలేని ప్రియుడు ఉండి ఏమి లాభం. ఓ వ్యక్తి..! నీకు బాధ లేదు. వైద్యుడు ఇక్కడే ఉన్నాడు.) నీవు స్వచ్ఛమైన హృదయంతో అతని సన్నిధికి చేరవలెనని అల్లాహ్‌తాలా కోరుకుంటున్నాడు. నిబంధన ఏమిట ఏమిటనగా..! అతనికి అనుగుణంగా నీ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొనుము. దేవుని సన్నిధికి చేరవేయు స్వచ్ఛమైన అభిమానవు నీలో కలిపించుకొనుము. దేవునిలో అత్యంత అద్భుతమైన శక్తులున్నాయని నేను పదే పదే తెలుపుచున్నాను. అతనిలో అంతం కానీ శుభములు అనుగ్రహములు గలవు. కానీ వాటిని తిలకించుటకు వాటిని పొందుటకు అభిమాన నేత్రాలనే తయారు చేసుకో. ఒక వేళ స్వచ్ఛమైన అభిమానము ఉన్నచో అల్లాహుతాలా చాలా దుఆలను స్వీకరించుతాడు. మరియు సహకరించుతాడు.

(మల్ఫూజత్ సంపుటి: 1, పుట 352, 353)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz